بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 4

సంచిక 42

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**17 అక్టోబర్ 2019, 17 సఫర్ 1441, హి.ఖ, 17 ఇఖా 1398, హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا تَهِنُوْا
وَلَا تَحْزَنُوْا
وَاَنْتُمُ الْاَعْلَوْنَ
اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ○

" బలహీనతను కనబర్చకుడు, శోకింపకుడు, మీరు విశ్వాసులైనచో (నిశ్చయముగా) మీరే జయింతురు"

(ఆలే ఇమ్రాన్: 140)

ప్రపంచంలో తన అవతార పురుషులను అవతరింపజేయడం కూడ అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం, కరుణామయంనకు నిదర్శనం. అవతార పురుషులను గుర్తించిన వారే విజ్ఞులు. ఎందుకనగ వారు దేవున్ని పసిగట్టగలరు. ప్రవక్తను తిరస్కరించిన వారు మూర్ఖులు, ఎందుకనగా ప్రవక్తలను తిరస్కరించడం దైవాన్ని తిరస్కరించడంతో సమానంగా చేస్తుంది. దైవజనులను గుర్తించు వారు ప్రవక్తలను కూడ గుర్చించెదరు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అతని సామార్థ్యంలో ఆధ్యాత్మిక శక్తులని, ప్రార్థనలలో ఆమోదిత ప్రభావాలు ఎందుకు చేకూరుతాయి? అని వాదిస్తుంటారు. ఇలాంటి వాదనలు చేస్తూ, ఇలా ఆరోపణలు చేస్తుండడం నిజంగా సిగ్గుచేటు. దీని ఫలితముగానే ఇప్పుడే నేను మీకు తెల్పినట్లుగా వీరు ప్రవక్తృత్వ స్ఫూర్తినే తిరస్కరిస్తారు. ఇలాంటి వారు సాధారణ విషయాలను అంగీకరించరు, అసాధారణ విషయాలపై ఆరోపణలు చేస్తూంటారు. ఇప్పుడు దీనిని కావాలని, ఉద్దేశపూర్వకముగా ప్రవక్తల ఉనికి తిరస్కరించడమని అనకపోతే మరేమని అంటారు. తత్వజ్ఞానులనబడు వారిని కూడ నాస్తికులుగా, విగ్రహారాధకులుగా మార్చివేయునట్టి ఈ తెలివి తేటలను, ఈ ప్రజ్ఞాశాలిని చూసే మీరు మురిసిపోవుదురా?. అల్లాహ్ తాలా యొక్క అదృష్ట శక్తులు దైవవాణులు, దైవ సంకేతాల ద్వార కాకుండా మరే విధముగాను అద్భుతాలను ప్రదర్శించలేవు. అవి కేవలం దైవవాణులు, దైవ సంకేతాల ద్వారనే ప్రదర్శితమగును.

**అవతార పురుషులను గుర్తించిన వారే విజ్ఞులు:**

ప్రపంచంలో తన అవతార పురుషులను అవతరింపజేయడం కూడ అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం, కరుణామయంనకు నిదర్శనం. అవతార పురుషులను గుర్తించిన వారే విజ్ఞులు. ఎందుకనగ వారు దేవున్ని పసిగట్టగలరు. ప్రవక్తను తిరస్కరించిన వారు మూర్ఖులు, ఎందుకనగా ప్రవక్తలను తిరస్కరించడం దైవాన్ని తిరస్కరించడంతో సమానంగా చేస్తుంది. దైవజనులను గుర్తించు వారు ప్రవక్తలను కూడ గుర్చించెదరు. ఈ విషయాన్ని ఈ విధముగా కూడ చెప్పవచ్చును. ప్రవక్త దైవత్వనముకు ఒక మేకు లాంటివాడు, అదే విధముగా దైవజనుడు ప్రవక్తకు ఒక మేకులాంటివాడు. ఇప్పుడు కొంచం ప్రశాంతముగా ఆలోచించండి. 1300 సంవత్సరాలకు పూర్వము అల్లాహ్ తాలా ఈ పరంపరను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ ప్రపంచములో ప్రారంభించెను. కాని నేడు 1300 సంవత్సరాల తరువాత అది కూడ 14వ శతాబ్ధము ప్రారంభమై 15 సంవత్సరాలు గడిచిపోయినను ఈ విషయంను గూర్చి ఆర్యుల, బ్రాహ్మణుల, నాస్తికుల, తత్వవేత్తల, క్రైస్తవుల ముందు ప్రస్తావించినచో వారు హాస్యించెదరు. హేళన చేయుదురు. ఒకవైపు నూతన ఆవిష్కరణలు జరుగుచున్న సమయంలో మరోవైపు తత్వవేత్తలలో విప్లవ భావాలు రేకెత్తుచున్న ఈ క్లిష్ట సమయంలో వివిధ వర్గీయులు, ధార్మికులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికి ఇలాంటి విషయాలలో ఆయా భావాలు కల్గిన ప్రజలను ఆమోదింపజేయడం చాలా కష్టతరమైన విషయం. ఇస్లాం మరియు ఇస్లాం బోధనలు వారి దృష్టిలో ఒక కథగా, గాధలుగా మాత్రమే పరిగణింప బడుచున్నవి. కాని అల్లాహ్ తాలా اِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَاِنَّا لَهٗ لَحٰفِظُوْنَ (الحجر:10) అని వాగ్దానము చేసి పవిత్ర ఖుర్ఆన్‌ను మరియు ఇస్లాంను కాపాడుతానని ప్రకటించాడు. ముసల్మానులను ఇలాంటి క్లిష్ట సమయంలో నుండి కాపాడునాడు. కుట్రలకు బలి కాకుండా కాపాడినాడు. కావున ఈ పరంపరను గౌరవించి, దీని నుండి ప్రయోజనం పొందువారు నిశ్చయముగా అదృష్టవంతులు. వాస్తవమేమనగా, ఒకవేళ ఆధారాలు లభించనిచో మానవుడు తన స్వభావ రీత్య అపోహల వైపు త్వరగా మ్రొగ్గుచూపును. అలా జరిగినచో అంతర్గతముగానే ప్రజలు ఈ విషయాలను గాధలుగా భావించి పవిత్ర ఖుర్ఆన్ మరియు ఇస్లాం ధర్మము నుండి పూర్తిగా దూరమగుదురు. ఉదా॥ చూడండి ఒకవేళ ఒక వ్యక్తి లోపల నిలబడి యున్నచో, బయటి వారు లోపల మరొక వ్యక్తి తప్పకుండా ఉన్నాడని, అందుకే ఈ వ్యక్తి బయటికి రావడం లేదని అనవసరంగా ఆలోచించేదరు. కాని అలా ఆ వ్యక్తి రెండు మూడు రోజుల వరకు బయటికి రానిచో చూపురుల ఆలోచనలు మారిపోతుంటాయి. అతడు లోనికి వెళ్ళి చూసి రావడంకు బదులు ఒకవేళ అతడు మానవుడే అయినచో అతనికి అన్నపానియాల అవసరముండును. ఫలితముగా అతడు బయటికి వచ్చేవాడు అని ఆలోచించెదరు. కావున దైవ సంభాషణలు, దైవ సంకేతముల రూపంలో బహిర్గతం కావలసిన ప్రవక్తృత్వ శుభములు, తెజస్సులు ఈ తాత్విక మరియు ప్రాపంచిక కాలంలో బహిర్గతం కానిచో ముసల్మానుల పిల్లలు కూడ ముసల్మానుల ఇళ్లలో ఉంటూ ఇస్లాం ధర్మమును, పవిత్ర ఖుర్ఆన్ బోధనలను గాధలుగానే భావించేవారు. అలా ఇస్లాం ధర్మమునకు మరియు వారికి ఎలాంటి అనుబంధము, సంబంధములు ఉండేవి కావు. చివరికి ఇలా ఇస్లాం ధర్మము కనుమరుగైపోయేది. కాని అలా జరుగలేదు. నేను ఇంతకే ముందే తెల్పినట్లుగా అనగా اِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَاِنَّا لَهٗ لَحٰفِظُوْنَ (الحجر:10) ప్రకారం అల్లాహ్ తాలా పౌరుషం మరియు అతని వాగ్దానపు రోషం అలా ఎలా జరుగనిచ్చును?.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 80-81, ప్రచురణ 2018, ఖాదియాన్)

## 125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(ఖుత్బా జుమా జులై 03, 2015) అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో ఆదేశించిన ఆదేశములను గుర్తుంచుకొనుట, వాటిని స్మరించుకొనుట, గుర్తు చేయవలసిన బాధ్యత గల వారు ఇతరులకు గుర్తు చేయుట, విశ్వాసుల జమాఅత్ యొక్క కర్తవ్యము. నేను తెల్పినట్లు ఆ ఆదేశాలను ఇతరులకు గుర్తింపజేయుట, గుర్తుజేయుట, గుర్తుజేయు బాధ్యత గలవారిలో మనలోని మురబ్బీలు లేదా పదవిదారులైనవారందరున్నారు. అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్ వ్యవస్థలో కేంద్ర వ్యవస్థతో పాటు ఉపశాఖల వ్యవస్థ కూడ గలదు. అనంతరం జమాఅత్ వ్యవస్థలో కూడ, ఉపశాఖల వ్యవస్థలో కూడ జాతీయ స్థాయి నుండి ప్రాంతీయ, వీధి స్థాయి వరకు పదవిదారులున్నారు. విస్తృతముగా ఖిలాఫత్ బాధ్యతల పట్ల ఖిలాఫత్‌కు గట్టి సహాయకులై తమ బాధ్యతలను నిర్వర్తించునని ప్రతి పదవిదారునితో ఆశించబడును. ఈ విషయమును మురబ్బీలు, పదవిదారులందరు అర్థము చేసుకొన్నచో జమాఅత్‌లో ఒక విప్లవాత్మక మార్పు సంభవించవచ్చును. అల్లాహ్ తాలా ఆదేశములను గుర్తు చేయించుట, లేదా అల్లాహ్ తాలా నాకు పాక్షికముగా, పూర్తిగా జీవితమును అంకితము చేయు అనుగ్రహము కలిగించి జమాఅత్ సేవ అవకాశము ప్రసాదించి నందున మొట్టమొదటగా నేనెంత వరకు అల్లాహ్ తాలా ఆదేశములను పాటించుటకు కృషి చేయుచున్నాను, తద్వారా నేను ఇతరులకు ఆయా ఆదేశములను గుర్తు చేయించగల వాడనైదునని నన్ను నేను పరిశీలించుకోవలెనను భావము ఏర్పడవలెను. నేను కేవలము ఇతరలకు గుర్తు చేయించుచున్నాను, కాని నా ఆచరణ అందుకు విరుద్ధముగా యుండి లేదా దూరముండినచో ఇది చాలా భయంకరమైన స్థితి. చాలా పశ్చాత్తాపము అవసరముండును. సాధారణముగా పశ్చాత్తాపము చేయుచుండవలెను, కాని ఈ విషయము పట్ల మరింత పశ్చాత్తాపము అవసరముండును.

ఉపదేశించుట నా కార్యవ్యము కాదని మనలోని ఏ పదవిదారుడు భావించకూడదని ఇచట నేను స్పష్టము చేయదలచితిని. ప్రతి కార్యదర్శి, అతడు అతిథ్య కార్యదర్శి అయినను లేదా ఉపశాఖలలో ప్రజా సేవా కార్యదర్శి అయినను లేదా ఆటల పర్యవేక్షకుడైనను అతడు ఏ విధముగానైనను సేవ చేయుచున్నచో తమ ఆదర్శములను నెలకొల్పుట తప్పనిసరి. ఇది జరిగినచో మస్జిదులలో నమాజుల హాజరు అయినను లేదా ఇతర త్యాగములు లేదా ప్రజా హక్కుల విషయమైనను, అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్‌లోని 50% సభ్యులు అల్లాహ్ తాలా ఆదేశములను పాటించువారగుదురు. ప్రతి స్థాయిలో సేవ చేయుచున్న వ్యక్తి నేనెంత వరకు ఈ ఆదేశములను పాటించుచున్నాని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. వీటిని స్మరించుకొంటూ తమ స్థితిని మెరుగుపరచుకుంటూ ఇతరులకు చూపవలెను. నేను నాలో పవిత్ర మార్పులు చేసుకొనుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసినానని ప్రకటించుకొను ప్రతి అహ్మది అల్లాహ్ తాలా ఆదేశములను చూచుచు, గుర్తు చేసుకొంటూ, స్మరించుకొనుట కర్తవ్యముగా భావించవలెను. మనము ఇటుల చేయడం మొదలు పెట్టినచో ఒక గొప్ప విప్లవమును సృష్టించగలము. స్వీయ సవరణయే కాక ప్రపంచానికి నిజమైన సద్గుణముల ప్రమాణములను చూపవచ్చును. కనుక ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. అల్లాహ్ తాలా ఆదేశములను వెతికి వెతికి వాటిని పాటించవలెను.

ఒక విశ్వాసి విశిష్టతలు కావలెనను కొన్ని విషయములను నేను గత ఖుత్బాలో ప్రస్తావించియుంటిని. నేడు కూడ నేను కొన్ని విషయములను ప్రవేశపెట్టెదను. దాసుల సంస్కరణకు రమజాన్ మాసము ఒక పెద్ద కారణమగును. ఈ మాసము ఒక వైపు మనకు మన ఆరాధనల వైపు శ్రద్ధ కలిగించుచు మన బలహీనతలను కూడ గుర్తు చేయుచు వాటిని దూరము చేసుకొనుటకు కూడ ఈ మాసము కారణమగును. కనుక ఈ మాసములో మనము మన బలహీనతలను గుర్తించుచు, అల్లాహ్ తాలా ఆదేశములను స్మరించుకొనుచు, తమ సంస్కరణ చేసుకోవలెను. ఒక వేళ మనము పూర్తిగా ప్రయత్నించనిచో రమజాన్ మాసపు ఉదయపు నిష్టపూరితమైన ఆహారము, మరియు సాయంత్రపు నిష్టనువిడుచు సమయపు ఆహారముల నుండి ప్రయోజనం పొందవలెనని ఆశించినను, అవి మన ఆధ్యాత్మిక మరియు శిక్షణా ప్రమాణాలను వృద్ధిచెందించుటలో ఎలాంటి ఆచరణాత్మక ప్రభావాన్ని చూపించలేవు. అలాంటి వారి పరిస్థితి ఎలాఉండుననగా కొందరిని ఉపవాసములు ఉండమనగా సాకులు చూపుదురు, నఫిల్ నమాజ్, తరావీహ్ నమాజ్ కొరకు ఆహ్వానించగా సాకులు చూపుదురు, నమాజ్‌లు సల్పమని అడిగిన, సామూహికంగా సల్పమని అడిగిన సాకులు చూపుదురు, కాని ఉపవాసపు నిష్టా విడుచు సమయంలో రమ్మని చెప్పగా ఎందుకు రాము మేమింక మార్గభ్రష్టులము కాలేదు అందురు. కావున మనలో ఎవ్వరు కూడ ఇలాంటి విశ్వాసులు కాకూడదు. ఇలాంటి వారే ధర్మాన్ని నవ్వుల పాలు చేయుదురు. ఇది ముసల్మానుల పరిస్థులను హాస్యం కన్న మిక్కిలి క్లిష్టంగా చూపుతున్నది. అల్లాహ్ తాలా వీరిని కరుణించు గాక! కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించువారి ప్రమాణములు చాలా ఉన్నతమై, గొప్ప స్థాయి కలిగియుండవలెను.

సరియైన కారణము లేనిదే ఉపవాసములను కూడ విడిచిపెట్టకూడదు. రమజాన్ ఉద్దేశమైన ఆరాధనను కూడ ఉత్తమ రీతిలో నిర్వర్తించుటకు కృషి చేయవలెను. ఇదే విధముగా రమజాన్‌లో పవిత్ర ఖురాన్ అధికముగా పఠించుట కూడ (దైవ ప్రవక్త) పద్ధతే. మరియు జిబ్రాయిల్ అలైహిస్సలాం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి రమజాన్ మాసంలో ఖుర్‌ఆన్‌ను పఠింప జేయించేవారు. ( సహీ బుఖారి, కితాబ్ బద ఉల్ వహీ,బాబ్ కైఫ కాన బదుల్ వహీ ఇలా రసూలుల్లాహీ సల్లల్లాహు అలైహి వసల్లం.....హదీస్ 6)ప్రతి ఒక్కరు పవిత్ర ఖురాన్ పఠనము వైపు ప్రత్యేకముగా శ్రద్ధ వహించవలెను. అందులోని ఆదేశములను అన్వేషించుచు తమపై అన్వయించుకోవలసిన అవసరముంది.

తరావీహ్ నమాజ్‌ను విధిగా చేయబడకున్నను హజ్రత్ ఉమర్ రజిఅల్లాహ్ తాలా అన్‌హు తహజ్జుద్ నమాజ్ సల్పలేని వారికోసం నఫిలి ఆరాధనల పుణ్యం చేకూర్చడం కొరకు ఏర్పాటు చేయడమైనది. నఫిల్ నమాజ్ కూడ సల్పినట్లు ఉంటుంది మరియు ఖారీల ద్వారా ఖుర్‌ఆన్‌ను వినినట్లు ఉంటుంది. నేటి కాలంలో సమయం చాలా తక్కువ దొరకుతుంది కావున కొన్ని రకాతులైనతప్పకుండ సల్పవలెయు. ఉపవాస దీక్ష ఉండుటకు నిద్ర నుండి మేల్కొనగానే అనవసరపు విషయాలు మాట్లాడుటకు బదులు ముందుగా నఫిల్ నమాజ్ సల్పవలెయును. తరావీహ్ ఉపవాసంతో తప్పని నిబంధన కాదు. అదేవిధముగా తహజ్జుద్ కూడ తప్పని నిబంధన కాదు, కాని నవాఫిల్ తప్పకుండ సల్పవలెను. విశ్వాసులకు సాధారణ రోజులలో కూడ తహజ్జుద్ సల్పమని ఆదేశము గలదు, లేదా సూచన గలదు. ఈ వివరణ నేను ఎందుకిచ్చాననగా ఒక మిత్రులు ఉపవాసం ఉండేవారు తప్పకుండా 8 రకాతుల తరావీహ్ సల్పవలెయును, లేదా తహజ్జుద్ సల్పవలెయును. అని నాతో తెల్పిరి. అందుకే తహజ్జుద్ లేదా తరావీహ్ ఉపవాసం కొరకు నిబంధన కాదని వివరించుచున్నాను. ఆరాధనలు తప్పనిసరి. ఎప్పుడు సమయం లభించిన నవాఫిల్‌లు సల్పవలెయును. ఉపవాసంతో అనుసంధానమైనది ఒకటి గలదు. అది ఖుర్‌ఆన్ పఠనము. ఇది ప్రవక్త గారి పద్ధతియే. అందుకే ప్రతి ఒక్కరు పవిత్ర ఖురాన్ పఠనము వైపు ప్రత్యేకముగా శ్రద్ధ వహించవలెను. నమాజ్, ఆరాధన సాధారణముగా ప్రతి విశ్వాసి కర్తవ్యమని నేను చెప్పినాను. కాని రమజాన్‌లో ఆయా ఆరాధనల, నమాజులలో మరింత సుందరతను పుట్టించుటకు ప్రయత్నించవలెను. ఇదే విధముగా అధికాధికముగా తమ నాలుకలను దైవ స్మరణతో తడి చేసుకొంటుండవలెను.

ఈ రమజాన్ మాసపు వాతవరణంలో ఒకవేళ మనలో ఏవరైన నమాజ్‌ల పట్ల, ఆరాధనల పట్ల అశ్రద్ధ కనబర్చినచో దానిని దూరం చేస్తు ఈ ప్రత్యేకమైన ఆజ్ఞను నిరంతరం మన జీవిత భాగంగా చేసుకొనుటకు ప్రయత్నించాలి.కేవలం రమజాన్ వరకే ఈ ఆజ్ఞను పాటించకూడదు, లేదా ఈ ఆజ్ఞ రమజాన్ కొరకే ప్రత్యేకించ బడలేదు. ఒక విశ్వాసి ఈ ఆజ్ఞను ఎల్లప్పుడు పాటించవలెయును. అందుకే మనలో ప్రతి ఒక్కరు నమాజ్‌లు మరియు ఆరాధనలు అల్లాహ్ యొక్క ప్రాధమిక ఆజ్ఞలలో ఒక ఆజ్ఞ అని అర్థం చేసుకొనవలెయును. ఇది రమాజాన్ మాసము, శుభప్రధమైన మాసము, దు:ఆలు స్వీకరించబడు మాసము, అని మనలో అనేకులకు ఆరాధనల వైపు శ్రద్ధ కల్గుచున్నది. (10వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

అన్సారుల్లాహ్ వార్షిక సమావేశాల దృష్ట్యా నేను తెల్పునదేమనగా, అనుచరులలో పరిగణింపబడిన వారిలో అన్సారులు ఉండేవారు, ముహాజిర్లు ఉండేవారు. వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత తమలో ఒక స్వచ్ఛమైన మార్పును ఏర్పర్చుకున్నారు. కేవలం త్యాగాలలోనే గాకుండా దైవభీతిలో, స్వచ్ఛతలో, వినయ విధేయతలలో అబ్బురపర్చునట్టి ఉన్నత ప్రామాణికాలను ప్రదర్శించారు.

నేడు ఇక్కడున్నటు వంటి మీలో అనేకులు వయస్సు దృష్ట్యా అన్సారులే అయినను నిజ జీవితంలో కూడ అన్సారులు మరియు ముహాజిర్లు అనబడుదురు. కావున మీరందరు మీ ముందు ప్రస్తావించబడుచున్న ఈ ఆదర్శప్రాయ సూత్రాలపై ఏ స్థాయి మేరకు అమలు చేయుచున్నారు, ఆచరిస్తున్నారు అనే ఆంశంను పరిశీలించుకోవాలి.

నేడు ముందుగా ప్రసావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ నుఐమాన్ బిన్ అమ్రూ (రజి). హజ్రత్ నుఉమాన్ (రజి) పేరు కొన్ని చోట్ల నుఉమాన్ అని మరి కొన్ని చోట్ల నుఐమాన్ (రజి) అని, అదే విధముగా వారి తండ్రిగారి పేరు అమ్రూ బిన్ రిఫాఅ అని, వారి తల్లి పేరు ఫాతిమా బిన్తె అమ్రూ అని పేర్కొనడం జరిగింది. హజ్రత్ నుఐమాన్ (రజి)కు ముహమ్మద్, ఆమిర్, సబ్రత్, లుబాబ, కబ్షా, మర్యం, ఉమ్మే హబీబ్, అమతుల్లాహ్, హకీమా అనబడే సంతానం గలదు. ఇబ్నే ఇస్‌హాఖ్ దృష్టిలో హజ్రత్ నుఐమాన్ (రజి) బైఅతే అక్బా సానియాలో 70 మంది అన్సార్ అనుచరులలో ఒకరిగా పాల్గొన్నారు. హజ్రత్ నుఐమాన్ (రజి) బదర్ , ఉహద్, ఖందఖ్ మొ॥లగు యుద్ధాలతో పాటు ఇతర యుద్ధాలలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి.

ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరుడి పేరు హజ్రత్ ఖుబైబ్ బిన్ ఇసాఫ్ (రజి). హజ్రత్ ఖుబైబ్ (రజి) అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ తెగ బనూ హుష్షమ్‌కు చెందినవారు. హజ్రత్ ఖుబైబ్ (రజి)కు హజ్రత్ హబీబ్ బిన్ యసాఫ్ అను మరొక పేరు ఉన్నట్లు ప్రస్తావనలో గలదు. వారి తండ్రి పేరు ఒక కథనములో ఇసాఫ్ అని ఉండగా, మరికొన్ని కథనాలలో యసాఫ్ అని పేర్కొనడం జరిగింది. అదే విధముగా వారి తాతా గారి పేరు ఇత్బా కాకుండా ఇనబా అని కూడ పేర్కొనడం జరిగింది.

ఇప్పుడు నేను ముగ్గురు మృతుల గురించి మీ ముందు ప్రస్తావి ంచెదను. ఆ తరువాత వీరి జనాజ నమాజ్‌ను కూడ చదువించెదను. వారిలో మొదటివారు రషీద భేగం గారు, భర్త సయ్యద్ ముహమ్మద్ సర్వర్ రబ్వా గారు. 24 ఆగష్టువ తేదిన 74 సంవత్సరాల వయస్సులో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

రెండవ జనాజ నమాజ్ ముహమ్మద్ శంషీర్ గారిది, వీరు నాంజి ఫజ్జికి సదర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరు సెప్టెంబర్ 5వ తేదిన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1952వ సంవత్సరములో జన్మించిరి. మరియు వారి తండ్రితో పాటు 1962లో లాహోరి జమాఅత్ నుండి వచ్చి బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. మూడవ జనాజ నమాజ్ ఫాతిమా ముహమ్మద్ ముస్తఫా గారిది. వీరు నార్వేకు చెందిన కర్ దస్తాన్‌కు చెందినవారు. వీరు జూన్ 13వ తేదిన 88 సంవత్సరాల వయస్సులో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 13 సెప్టెంబర్ 2019 ( 13 తబూక్ 1398 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

బద్రి అనుచరుల ప్రస్తావన పరంపరను నేను ప్రారంభించినందున నేడు అనుచరులను గూర్చియే ప్రస్తావించెదను. కాని అంతకు ముందు అన్సారుల్లాహ్ వార్షిక సమావేశాల దృష్ట్యా వారికి నేను తెల్పునదేమనగా, అనుచరులలో పరిగణింపబడిన వారిలో అన్సారులు ఉండేవారు, ముహాజిర్లు ఉండేవారు. వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత తమలో ఒక స్వచ్ఛమైన మార్పును ఏర్పర్చుకున్నారు. కేవలం త్యాగాలలోనే గాకుండా దైవభీతిలో, స్వచ్ఛతలో, వినయ విధేయతలలో అబ్బురపర్చునట్టి ఉన్నత ప్రామాణికాలను ప్రదర్శించారు. నేడు ఇక్కడున్నటు వంటి మీలో అనేకులు వయస్సు దృష్ట్యా అన్సారులే అయినను నిజ జీవితంలో కూడ అన్సారులు మరియు ముహాజిర్లు అనబడుదురు. కావున మీరందరు మీ ముందు ప్రస్తావించబడుచున్న ఈ ఆదర్శప్రాయ సూత్రాలపై ఏ స్థాయి మేరకు అమలు చేయుచున్నారు, ఆచరిస్తున్నారు అనే ఆంశంను పరిశీలించుకోవాలి.

ఈ ఉపోద్ఘాతము తరువాత నేను అసలు ప్రస్తావన వైపు వచ్చెదను. నేడు ముందుగా ప్రసావించబడుచున్న అనుచరుడి పేరు హజ్రత్ నుఐమాన్ బిన్ అమ్రూ (రజి). హజ్రత్ నుఉమాన్ (రజి) పేరు కొన్ని చోట్ల నుఉమాన్ అని మరి కొన్ని చోట్ల నుఐమాన్ (రజి) అని, అదే విధముగా వారి తండ్రిగారి పేరు అమ్రూ బిన్ రిఫాఅ అని, వారి తల్లి పేరు ఫాతిమా బిన్తె అమ్రూ అని పేర్కొనడం జరిగింది. హజ్రత్ నుఐమాన్ (రజి)కు ముహమ్మద్, ఆమిర్, సబ్రత్, లుబాబ, కబ్షా, మర్యం, ఉమ్మే హబీబ్, అమతుల్లాహ్, హకీమా అనబడే సంతానం గలదు. ఇబ్నే ఇస్‌హాఖ్ దృష్టిలో హజ్రత్ నుఐమాన్ (రజి) బైఅతే అక్బా సానియాలో 70 మంది అన్సార్ అనుచరులలో ఒకరిగా పాల్గొన్నారు. హజ్రత్ నుఐమాన్ (రజి) బదర్ , ఉహద్, ఖందఖ్ మొ॥లగు యుద్ధాలతో పాటు ఇతర యుద్ధాలలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొనిరి. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. హజ్రత్ నుఐమాన్ కోసం మంచిని మాత్రమే ఆశించండి. ఎందుకనగా అతడు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను చాలా ప్రేమించుచున్నాడు. హజ్రత్ నుఐమాన్ (రజి) అమీరే ముఆవియా పరిపాలన కాలంలో అనగా హిజ్రి 60వ సంవత్సరములో మృతి చెందినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 257, వమిన్ బని ఘనమి నుమాన్ బిన్ అమ్రూ, దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి, లిబ్నాన్ 1996)(అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 3, పుట 405, జికర్ ఇద్దతుల్ అవాదిస్, సనత్ 60, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2006)

హజ్రత్ ఉమ్మే సల్మా ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందుటకు ఒక సంవత్సరము ముందు సిరియాలో ఉన్నటువంటి ప్రముఖ మరియు ప్రఖ్యాత నగరమైన బుస్రా వైపు వ్యాపారం కొరకు ప్రయాణం చేసినప్పుడు వారితో పాటు హజ్రత్ నుఐమాన్ మరియు హర్మల అను అనుచరులు కూడ వెంట వెళ్ళిరి. వీరు ఇరువురు బదర్ యుద్ధంలో కూడ పాల్గొన్నారు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బాల్యంలో తమ పిన్నాన్నతో కలసి సిరియా వైపు వ్యాపారం కోసం ప్రయాణం చేసినప్పుడు హుజూర్ (స) కూడ ఇక్కడే బస చేశారు. అదే విధముగా యుక్త వయస్సులో హజ్రత్ ఖదీజా (రజి)

వ్యాపార నిమిత్తం సిరియా వెళ్ళినప్పుడు కూడ హుజూర్ (స) ఇక్కడే బస చేశారు. ఆ ప్రయాణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు హజ్రత్ ఖదీజా (రజి) సేవకుడు ముఐసర కూడ తోడు ఉండెను. హజ్రత్ అబూబకర్ (రజి) వ్యాపార ప్రయాణంలో తినుబంధారముల పర్యవేక్షణ బాధ్యతలు హజ్రత్ నుఐమాన్ (రజి) అప్పగించబడెను. ఆ ప్రయాణంలోనే హజ్రత్ నుఐమాన్ మిత్రుడు హాస్యము చేస్తూ ఇతర జాతుల వారికి హజ్రత్ నుఐమాన్‌ను అమ్మివేసెను. ఈ ఘటనను గూర్చి నేను హజ్రత్ సువైబిత్ (రజి) ప్రస్తావనలోనే ప్రస్తావించాను. ఇక్కడ కూడ సంక్షిప్తముగా నేను ప్రస్తావించెదను. సువైబిత్ (రజి) చమత్కార స్వభావులు. కథనాల ద్వారా తెలియునదేమనగా, హజ్రత్ నుఐమాన్ (రజి) మరియు హజ్రత్ సువైబిత్ (రజి) పరస్పరం విచ్చలవిడిగా చమత్కరించుకునేవారని తెలుస్తుంది. ఒకరినొకరు ఆటపట్టించుకునేవారు. కావున ఆ ప్రయాణంలో హజ్రత్ సువైబిత్ (రజి) హజ్రత్ నుఐమాన్ (రజి)తో ఆకలి వేస్తుంది, ఏమైన వడ్డించుమని అడిగెను. అందుకు సమాధానంగా హజ్రత్ అబూ బకర్ (రజి) తిరిగి రానంత వరకు నేను నీకు ఏమి వడ్డించనని తెలిపెను. ఏదో పనిపై హజ్రత్ అబూబకర్ (రజి) బయటికి వెళ్ళినారు. అందుకు సువైబిత్ (రజి) ఒకవేళ నీవు నాకు వడ్డించనిచో నేను నీ గురించి నీకు కోపం వచ్చునట్లుగా మాట్లాడుతాను అని చెప్పెను. మరల కథకుడు ఇలా తెలిపెను. హజ్రత్ సువైబిత్ (రజి) వద్ద నుండి వేరొక జాతివారు వెళు ్తచుండగా వారిని నిలిపి మీలో ఎవరైన నా బానిసను కొనగలరా? అని ప్రశ్నించెను. బహుశా కొంత సమయం తరువాత కావచ్చును. లేదా కొన్ని రోజుల తరువాతనైన కావచ్చును. లేదా తిరుగు ప్రయాణంలోనైన కావచ్చును. మొత్తానికి సువైబిత్ (రజి) ఆయా జాతివారితో నా బానిసను కోనుగోలు చేయుదురా? అని అడిగెను. అందుకు ఆ తెగవారు కొనుగోలు చేయుదుమని సమాధానమివ్వగా, హజ్రత్ సువైబిత్ (రజి) వారితో అతడు మాటకారి, కావున నేను స్వతంత్రుడను అని అరుచును. ఒకవేళ మీరు అతని మాయ మాటలకు గురై అతడిని విడిచిపెట్టినచో మీరు నా సేవకుడిని చెడగొట్టిన వారగుదురు అని తెలిపెను. అందుకు వారు లేదు లేదు మేము అలా విడిచి పెట్టము. మేము మీ బానిసను కొనుగోలు చేయుదుము అని తెల్పి 10 ఒంటెలకు బదులుగా కొనుగోలు చేసిరి. ఆ తరువాత వారు నుఐమాన్ వద్దకు వచ్చి వారి మెడలో తలపాగా లేదా త్రాడు వేసి వారిని బానిసగా పట్టుకెల్లుటకు ప్రయత్నించిరి. అందుకు నుఐమాన్ ఇతడు హాస్యం చేయుచున్నాడు, వాస్తవానికి నేను స్వతంత్రుడను అని బదులివ్వసాగెను. అందుకు వారు నీవు ఇలా అంటావని నీ గురించి ఇతడు మాకు ముందే చెప్పాడు అని బలవంతముగా వారిని తీసుకెళ్ళసాగిరి. హజ్రత్ అబూబకర్ (రజి) తిరిగి రాగానే ప్రజలు అక్కడ జరిగిన విషయాన్ని వివరించగా వారు (రజి) వారిని అనుసరించిరి. వారికి వారి ఒంటెలను అప్పగించి వారి నుండి నుఐమాన్‌ను తిరిగి తీసుకవచ్చిరి. కథకుడు ఇలా తెలిపెను. వీరు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినతరువాత జరిగిన సంఘటనను గూర్చి హుజూర్ (స)కు తెలియపర్చగా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు నవ్వుకొనిరి. ఒక సంవత్సరము పాటు వారికి ఇదొక హాస్యస్ఫదంగా మిగిలిపోయెను. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ అదబ్, బాబుల్ మజాఅ హదీస్ 3719)

కొన్ని పుస్తకాలలో విక్రయించిన వారు హజ్రత్ సువైబిత్ కాదు హజ్రత్ నుఐమాన్ అనే పేరు మార్పిడితో కూడ ఈ ఘటన ప్రస్తావించ బడినవి. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్వహాబ, సంపుటి 2, పుట 354)

మొత్తానికి ఇరువురిని గూర్చి ఒకే విధమైన కథనము మనకు కనిపిస్తుంటాయి. హజ్రత్ నుఐమాన్ (రజి)ను గూర్చి మనకు మరో కథనము కూడ ఇలా తెలుస్తుంది. హజ్రత్ నుఐమాన్ (రజి) హాస్య స్వభావం గలవారు. కావున నబీయే కరీం సల్లల్లాహు అలైహివసల్లం వారి మాటలు విని నవ్వుకునే వారు.

రబీఅ బిన్ ఉస్మాన్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక పల్లెటూరు వ్యక్తి వచ్చెను. మస్జిద్ ప్రాంగణంలోకి ప్రవేశించి తన ఒంటెను మస్జిద్ ప్రాంగణంలోనే కట్టివేసెను. అప్పుడు కొందరు అనుచరులు హజ్రత్ నుఐమాన్‌తో ఒకవేళ నీవు ఈ ఒంటెను కోసినచో మేము దీనిని భుజించెదము. ఎందుకనగా మాకు మాంసం తినాలి అనే కోరిక బలంగా కల్గుచున్నది అని తెల్పిరి. ఇదొక పల్లెటూరు వ్యక్తి ఒంటె కావున ఈ విషయాన్ని ఆ వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెల్పినచో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి దాని మూల్యాన్ని చెల్లించెదరు అని సలహా నిచ్చిరి. మరల కథకుడు ఇలా తెలిపెను. హజ్రత్ నుఐమాన్ (రజి) వారి మాటలు విని ఆ ఒంటెను కోసి, వండించెను. ఆ వ్యక్తి హుజూర్ (స) ను కలుసుకొని బయటికి వచ్చి తన ఒంటె కోసి ఉండడంను చూసి అతడు ఒక్కసారిగా బిగ్గరగా అరుస్తూ ఓ ముహమ్మద్! సల్లల్లాహు అలైహి వసల్లం నా ఒంటెను ఎవరో కోసినారు అని విన్నవించుకొనెను. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వచ్చి ఈ పని ఎవరు చేశారు? అని ప్రశ్నించిరి. అందుకు ప్రజలు నుఐమాన్ (రజి) చేశాడని సమాధానమిచ్చిరి. ఒంటెను కోసిన తరువాత భయంతో హజ్రత్ నుఐమాన్ (రజి) ఎక్కడో తల దాచుకొనెను. హుజూర్ (స) వారిని పట్టుకొనుటకు వెళ్ళిరి. చివరికి హుజూర్ (స) వారిని హజ్రత్ జుబాఅ బిన్త్ జుబైర్ బిన్ అబ్దుల్ ముతల్లిబ్ గారి ఇంట్లో పట్టుకొనిరి. వారు అక్కడ దాకొన్నారు. అయితే ఒక వ్యక్తి వారివైపు సంజ్ఞ చేస్తూ ఓ రసులుల్లాహ్! నాకు ఇక్కడ ఎవరు కనిపించడం లేదని బిగ్గరగా అరిచిరి. అలా మొత్తానికి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అక్కడి నుండి బయటికి తీసుకవచ్చి ఇలా చేయమని నీకు ఎవరు చెప్పారు? అని ప్రశ్నించిరి. అందుకు నుఐమాన్ (రజి) ఓ రసూలుల్లాహ్! ఎవరైతే ఆ ఒంటెను బలి ఇచ్చినది నేనే అని మీకు చెప్పారో వారే ఆ ఒంటెను కోయమని నన్ను ఉ త్సాహాపర్చిరి. అంతేగాకా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఆ వ్యక్తికి పరిహారం చెల్లించును అని కూడ వారే నాకు సూచించిరి అని సమాధానమిచ్చిరి. ఆ సమాధానం విన్న తరువాత రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ముఖముపై చేయి పెట్టి, చిరునవ్వు నవ్వి ఆ తరువాత ఆ వ్యక్తికి దాని పరిహారంను చెల్లించిరి.
(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్వహాబ, సంపుటి 4, పుట332)

జుబైర్ బిన్ బక్కార్ తమ పుస్తకం అల్ ఫుఖహాతు వల్ మిజాఅలో హజ్రత్ నుమాన్ (రజి)ను గూర్చి ఒక ఉల్లేఖనం వ్రాసిరి.

మదీనాలో ఎప్పుడు ఎవరైన బొమ్మలు అమ్మేవారు లేదా వ్యాపారస్థులు వచ్చినచో వారి నుండి హజ్రత్ నుమాన్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఏదైన ఒక వస్తువును కొనుగోలు చేసి , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్ ఇది నా తరుపున మీకు ఒక బహుమానం అని ఆ వస్తువును అందజేసే వారు. ఆ తరువాత దానిని ఖరీదు చెల్లించమని ఆ వ్యాపారస్థుడు డబ్బులు అడిగినచో అతనిని వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవచ్చి దాని ఖరీదు చెల్లించమని హుజూర్ (స)తో విన్నవించ వారు. ఆ వ్యాపారస్థుడు పరిచయస్థుడై నందున తరువాత ఖరీదు తరువాత ఇస్తామని చెప్పి వారు ఆ వస్తువును హుజూర్ (స)కు అప్పగించెవారు, కాని ఖరీదు చెల్లించమని వచ్చినప్పుడు నేరుగా హుజూర్ (స) వద్దకే ఆ వ్యాపారస్థుడిని తీసుకవెళ్ళి నేను మీ కోసం ఫలాన వస్తువును కొనుగోలు చేసి మీకు బహుకరించాను కదా! దాని ఖరీదు చెల్లించమని మరల విన్నవించు కునేవారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు ఆ వస్తువును నాకు బహుకరించలేదా! అని ప్రశ్నించగా, అందుకు వారు ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వస్తువును మీకు బహుకరించాలనే కోరిక నాలో గలదు. కాని నా వద్ద డబ్బు లేనందున నేను నా కోరికను నెరవేర్చుకోలేక పోవుచున్నాను. ఒకవేళ అది తినుబంధార మైనచో దానిని ఆరగించండి. లేక అదోక వస్తువైనచో దానిని పదిలముగా దాచుకొండి అని సమాధానమిచ్చేవారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు చిందిస్తూ ఆ వ్యక్తికి ఆ వస్తువుకు తగిన మూల్యాన్ని

చెల్లించేవారు. (సేకరణ అల్ ఫుకాఅత్ వల్ మజాఅ, జుబైర్ బిన్ బుఖార్, పుట 27, ప్రచురణ 2017)

ఇలా ఒక విచిత్రమైన, హాస్యమైన, ప్రేమానురాగాలతో కూడిన సమావేశాలు జరుగుతుండేవి. అంతేగాని పొడి పొడిగా సమావేశాలు జరుగేవి కావు.

ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరుడి పేరు హ్రజత్ ఖుబైబ్ బిన్ ఇసాఫ్ (రజి). హ్రజత్ ఖుబైబ్ (రజి) అన్సార్‌కు చెందిన ఖజ్‌రజ్ తెగ బనూ హుష్షమ్‌కు చెందినవారు. హ్రజత్ ఖుబైబ్ (రజి)కు హ్రజత్ హబీబ్ బిన్ యసాఫ్ అను మరొక పేరు ఉన్నట్లు ప్రస్తావనలో గలదు. వారి తండ్రి పేరు ఒక కథనములో ఇసాఫ్ అని ఉండగా, మరికొన్ని కథనాలలో యసాఫ్ అని పేర్కొనడం జరిగింది. అదే విధముగా వారి తాతా గారి పేరు ఇత్బా కాకుండా ఇనబా అని కూడ పేర్కొనడం జరిగింది.

(సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హోష్షామ్, పుట 467, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 275). (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 683)

హ్రజత్ ఖుబైబ్ (రజి) తల్లి పేరు సల్మా బిన్త్ మసూద్. వారికి అబూ కసీర్ అనే కుమారుడు గలడు. అబూ కసీర్ అసలు పేరు అబ్దుల్లాహ్. ఈ అబ్దుల్లాహ్ ఖుబైబ్ భార్య జమీలా బిన్త్ అబ్దుల్లాహ్ బిన్ ఉబైబిన్ సులూల్ ద్వారా జన్మించెను. రెండవ కుమారుడు అబ్దుర్రహ్మాన్. ఇతడు ఉమ్మే వలద్ ద్వారా జన్మించెను. జైనబ్ బిన్త్ ఖైస్ ద్వారా ఉనైస అనే కుమార్తె జన్మించినది. హ్రజత్ అబూ బకర్ సిద్దీఖ్ (రజి) మృతి చెందిన తరువాత హ్రజత్ ఖుబైబ్ (రజి) హ్రజత్ అబూబకర్ (రజి) వితంతువైన హబీబ బిన్త్ ఖారిజాతో వివాహమాడిరి. (అత్తబుఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 275-276) (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 153, ఖుబైబ్ బిన్ అసాఫ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008)

ముసల్మానులు మదీనాకు హిజ్రత్ చేసిన నాటికి హ్రజత్ ఖుబైబ్ (రజి)ముసల్మానుడు కాలేదు. అయినా కూడ వారు ముహాజిర్లకు సపరిచర్యలు, ఆతిథ్య మర్యాధలు చేశారు. హ్రజత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ (రజి) హ్రజత్ సుహైబ్ బిన్ సినాన్ (రజి) హ్రజత్ ఖుబైబ్ (రజి) ఇంట్లో బస చేసిరి. మరి కొన్ని కథనాలలలో మాత్రం హ్రజత్ తల్హా (రజి) మరియు హ ్రజత్ అసద్ బిన్ జరార (రజి) వారి ఇంట్లో బస చేసినట్లు గలదు.

(సీరత్ హల్బియా లి ఇబ్నే హష్షామ్‌పుట 338, తల్హా వ సుహైబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

అదే విధముగా మరొక కథనములో హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) మదీనావైపు ప్రస్థానం చేసినప్పుడు కూడ హ్రజత్ ఖుబైబ్ (రజి) గృహములో అనగా ఖుబాలోని సునహ్ ప్రాంతములో బస చేశారు. మదీనా వైపు ఎత్తైన ప్రాంతములో ఉన్నటు వంటి గ్రామాలలో సునాహ్ అనే గ్రామము ఒకటి. అక్కడ బనీ హారిస్ బిన్ ఖజ్‌రజ్ తెగకు చెందిన ప్రజలు ఉండేవారు. కాని మరికొన్ని కథనాలలో మాత్రము హ్రజత్ ఖారిజ బిన్ జైద్ (రజి) గృహములో బస చేసినట్లు గలదు. (సీరత్ నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 348, )

హ్రజత్ ఖుబైబ్ (రజి) బదర్, ఉహద్, ఖందఖ్ మరియు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 276)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హ్రజత్ ఖుబైబ్ (రజి) మదీనాలో ఉండేవారు, కాని వారు అప్పటికి ఇస్లాం స్వీకరించలేకుండిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధమునకు బయలు దేరినప్పుడు మార్గ మధ్యలో హుజూర్ (స)తో కలసి ఇస్లాంను స్వీకరించిరి. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 152, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008)

హ్రజత్ ఖుబైబ్ (రజి) ఇస్లాంను స్వీకరించు ఘటణను గూర్చి సహి ముస్లింలో ఈ విధముగా గలదు. ఈ కథనాన్ని నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర సతీమణి అయినటు వంటి హ్రజత్ అయిషా (రజి) ఉల్లేఖించిరి. వారు ఇట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం కొరకు మదీనా నుండి బయలు దేరిరి. మదీనా నుండి మూడు మైళ్ళ దూరంలో ఉన్నటువంటి హుర్రతుల్ వబర అను ప్రాంతానికి చేరుకునే సరికి అక్కడ ఒక వ్యక్తి కలిసెను. ఆ వ్యక్తి ధైర్య సహాసాలు, ఘనతను గూర్చి చాలా గొప్పగ చెప్పుకునే వారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఆ వ్యక్తి చూడగానే చాలా సంతోషించిరి. ఆ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొని నేను మీవైపు నుండి యుద్ధంలో పాల్గొని మీకు సహకరించి మీరు ఇచ్చేఅటువంటి యుద్ధ సంపదను పొందుటకు మీ వద్ద వచ్చానని తెలిపెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో నీవు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించుచున్నావా? అని ప్రశ్నించిరి. అందుకు అతడు లేదు, నేను విశ్వసించలేదు, ముసల్మానుడిని కాదు అని సమాధానమిచ్చిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు వెళ్ళిపొమ్ము. ఎందుకనగా నేను అవిశ్వాసులతో సహాయాన్ని తీసుకోను అని సమాధానమిచ్చిరి. మరల వారిట్లనిరి. ఆ సమాధానము విన్న తరువాత అతడు అక్కడి నుండి వెళ్ళిపోయెను. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి 6, 7 మైళ్ళ దూరంలో ఉన్నటువంటి జుల్ హులైఫా లోని షజర అనే ప్రాంతానికి చేరుకునే సరికి ఆ వ్యక్తి మరల హుజూర్ (స)ను కలుసుటకు వచ్చెను. ముందుగా పేర్కొన్నట్లుగానే మరల అతడు తన అభిప్రాయమును వ్యక్తపర్చెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ముందుగా ప్రశ్నించిన విధముగానే అతనిని మరల ప్రశ్నించిరి. అందుకు అతడు మరల ముందుగా ఇచ్చినట్లు గానే మరల సమాధానమిచ్చెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా అయినచో తిరిగి వెళ్ళిపొమ్ము, నేను ఏ అవిశ్వాసునితో సహాయంను తీసుకొనను అని సమాధానమిచ్చిరి. అందుకు ఆ వ్యక్తి తిరిగి వెళ్ళి పోయెను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి కొద్ది దూరంలో ఉన్నటువంటి బైదహ్ అనే ప్రాంతానికి చేరుకునేలోపు మరల తిరిగి వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొని గతంలో తన అభిప్రాయమును తెల్పినట్లుగా మరల తెలిపెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను అవిశ్వాసులతో సహాయం తీసుకొనను అని తెల్పి, నీవు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించు చున్నావా? అని మరల ప్రశ్నించెను. అందుకు అతడు అవును అని సమాధానమిచ్చెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా అయినచో పదా నీవు కూడ మాతో యుద్ధంలో పాల్గొనవచ్చునని అనుమతి నిచ్చిరి.

(సహి ముస్లిం కితాబుల్ జిహాద్, హదీస్ 1817)(ముఅజముల్ బలదాన్ సంపుటి 3, పుట 142, అక్మాలుల్ ముఅల్లిమ్, బిఫవాయిదుల్ ముస్లిం సంపుటి 4, పుట 181 హదీస్ 1998)

ఈ కథనాన్ని విశ్లేషించు వారు ఈ విధముగా తెల్పిరి. ఈ కథనములో ఎవరిని గూర్చి పేర్కొనడం జరిగినదో వారి పేరు హ్రజత్ ఖుబైబ్ (రజి).

హ్రజత్ ఖుబైబ్ (రజి) ఇస్లాంను స్వీకరించు విషయాన్ని గూర్చి మరియు బదర్ యుద్ధములో పాల్గొను అంశమును గూర్చి ప్రస్తావించుతూ అల్లామా నూరోద్దిన్ హల్బి తమచరిత్ర పుస్తకమైన సీరతే మల్బియాలో ఈ విధముగా పేర్కొనిరి.

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

మదీనాలో హబీబ్ బిన్ యసాఫ్ అనే పేరు గల ఒక శక్తి శాలి, ధైర్యశాలి ఉండేవాడు. ఇది హజ్రత్ ఖుబైబ్ బిన్ ఇసాఫ్(రజి)కు గల మరోక పేరు. ఈ పేరును కూడ సీరత్ పుస్తకాలలో పేర్కొనబడింది. మొత్తానికి ఈ వ్యక్తి ఖజ్‌రజ్ తెగకు చెందినవాడు. కాని ఇతడు కూడ తన తెగవారైన ఖజ్‌రజ్‌తో యుద్ధం చేయుటకు ముసల్మానులలో చేరి యుద్ధ సంపదను పొందాలని భావించాడు. ముసల్మానులతో కలసి అతడు యుద్ధంనకు బయలు దేరడంను చూసి ముసల్మానులు కూడ సంతోషించారు. కాని మన ధర్మమును అనుసరించువారు మాత్రమే మనతో యుద్ధమునకు రావలెనని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుబైబ్‌తో నీవు మదీనాకు తిరిగి వెళ్ళుము. మేము అవిశ్వాసుల నుండి సహాయంను ఆర్జించమని తెల్పిరి. హబీబ్ లేదా ఖుబైబ్‌ను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సార్లు వెనుకకు పంపించిరి. మూడవ సారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో నీవు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించుచున్నావా? అని ప్రశ్నించిరి. అందుకు అతడు అవును అని సమాధానమిస్తూ ఇస్లాంను స్వీకరించిరి. ఆ తరువాత వారు ఎంతో ధైర్య సహసాలతో యుద్ధంలో పోరాటం చేసిరి.

(సీరత్ హల్బియా సంపుటి 2, పుట 204, ఘుజ్వతుల్ బదరుల్ కుబ్రా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌లో హజ్రత్ ఖుబైబ్ (రజి) ఇస్లాంను స్వీకరించు విషయమును గూర్చి స్వయముగా హజ్రత్ ఖుబైబ్ (రజి)ఈ విధముగా వివరించారు.

నేను నా తెగకు చెందిన మరికొందరు వ్యక్తులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొన్నాము. అప్పటికే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం కోసం అన్ని విధాలుగా సిద్ధమవు చుండిరి. అప్పటి వరకు మేము కూడ ఇస్లాంను స్వీకరించలేదు. మేము హుజూర్ (స)తో మా తెగవారు యుద్ధమునకు వెళ్ళుచున్నారు, కాని మేము మాత్రము యుద్ధంకు వెళ్ళలేక పోవడం నిజంగా ఎంతో సిగ్గుచేటు అని విన్నవించు కుంటుమి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఇరువురు ఇస్లాంను స్వీకరించారా? అని ప్రశ్నించిరి. అందుకు మేము లేదు అని సమాధానమిచ్చాము. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చయముగా మేము అవిశ్వాసులతో పోరాడుటకు అవిశ్వాసులతో సహాయంను తోసుకొనము అని సమాధానమిచ్చిరి. అనగా మేము అవిశ్వాసులతోనే పోరాడుచున్నాము అలాంటిది మేము ఎలా మరల వారికి భిన్నముగా అవిశ్వాసుల సహాయంనే కోరుకుందుము అని తెల్పిరి. అందుకు వారు అనగా హజ్రత్ ఖుబైబ్ (రజి) మేము ఇస్లాంను స్వీకరించాము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి ఆ యుద్ధంలో పోరాడాము, ఆ యుద్ధంలో నేను ఒక వ్యక్తిని హతమార్చగా, ఆ వ్యక్తియే ఆ యుద్ధంలో నన్ను గాయపర్చినాడు. ఆ తరువాత నేను ఆ హతుని కుమార్తెను వివాహ మాడాను. అందుకు ఆమే నాతో ఇట్లనిరి. నిన్ను గాయపర్చిన వ్యక్తిని నీవు ఎన్నడు మర్చిపోవు కాదా అని ప్రశ్నించెను. అందుకు నాలో నేను నీ తండ్రిని హతమార్చిన వాడిని కూడ నీవు మర్చిపోలేవు కదా! అని ప్రస్నించితిని.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపఉఓటటి 5, పుట 411, హదీస్ 1998).

బదర్ యుద్ధములో హజ్రత్ ఖుబైబ్ (రజి) మక్కాలోని ఖురైష్ నాయకులలో ఒకరైన ఉమయ్యా బిన్ ఖలఫ్‌ను హతమార్చెను. ఈ విషయమునుగూర్చి సంక్షిప్తముగా వారి వివాహంను గూర్చి ప్రస్తావించకుండా మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ హదీస్ కథనాలలో ఈ విధముగా గలదు.

ఈ విషయమును గూర్చి తెల్పుచూ అల్లామ్ నూరొద్దిన్ హల్బి గారు తమచరిత్ర పుస్తకమైన సీరత్ హల్బియాలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఈ కథనాన్ని ఉల్లేఖించారు. బదర్ మైదానంలో నాకు ఉమయ్యా బిన్ ఖలఫ్ కనిపించాడు. మూర్ఖత్వపు కాలంలో అతడు నా మిత్రుడు. ఉమయ్యాతో పాటు అతని కుమారుడు అలీ కూడ ఉండెను. అతడు తన తండ్రి చేయిని అంటిపెట్టుకొని ఉండెను. ఈ అలీయే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేయుటకు ముందే ఇస్లాంను స్వీకరించెను. కాని వారి బంధువులు అతనిని తిరిగి ఇస్లాంనుండి దూరం చేయుటలో సఫలీకృతులైనారు. అనగా అతడు ఇస్లాంను స్వీకరించెను కాని వారి బంధువులు అతనిని ఇస్లాంను వీడునట్లు చేసిరి. అలా వారు అవిశ్వాస స్థితిలోనే మృతి చెందినారు. వీరిని గూర్చియే అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరించెను. ఇన్నల్లజీన తవఫ్ఫాహుముల్ మలాయికతు జ్వాలిమి అన్‌ఫుసిహిం ఖాలూ ఫిమా కుంతుం ఖాలూ కున్నా ముస్తజ్‌అఫీనా ఫిల్ అర్‌జి (అన్నిసా: 98) తమ మనస్సుపై దౌర్జన్యం చేయువారు మృతి చెందినప్పుడు దేవదూతలు వారితో ఇలా అందురు, మీరు ఏ స్థితిలో ఉన్నారు?. అందుకు వారు సమాధానముగా మేము మా ప్రాంతంలో చాలా బలహీనులుగా ఉన్నామని అందురు. మొత్తానికి ఇలాంటి వారిలో హారిస్ బిన్ రబిఅ, అబూ ఖైస్ బిన్ ఫాకిఅ, అబూ ఖైస్ బిన్ వలీద్, ఆస్ బిన్ మునబ్బి, అలి బిన్ ఉమయ్యా ఉండిరి. అల్లామా నూరొద్దిన్ హల్బి తన చారిత్రకమైన గ్రంథము సీరత్ హల్బియాలో ఈ విధముగా పేర్కొనిరి. పైన పేర్కొన్న వారందరు ఇస్లాంను స్వీకరించినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలోనే ఉండిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేసినప్పుడు పైన పేర్కొనబడిన వారందరి తల్లిదండ్రులు, బంధువు మిత్రువులు వారిని ప్రస్థానం చేయకుండా అడ్డుకొనిరి. ఆపై వారిని అయోమయంలో పడవేయగా వారు ఎటూ తెల్చుకోలేక ఇస్లాంను వీడిరి. అలా ఇస్లాం నుండి దూరమైపోయారు. ఆపై వీరందరు బదర్ యుద్ధం కొరకు బదర్ మైదానంలో ఏకైమైరి. కాని వీరందరు ఆ యుద్ధంలో హతులైరి. ఇక్కడ పేర్కొన్న అంశంను పరిశీలించినచో వీరందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఉన్నంత కాలం ఇస్లాంను వీడిపోలేదు. కాని మొదట పేర్కొనబడిన కథనములో మాత్రం వీరందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుటకు ముందే ఇస్లాంను వీడినట్లు అర్థమవుచున్నది.

మొత్తానికి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ (రజి) ఇలా తెల్పిరి. నా వద్ద చాలా యుద్ధ కవచంలు ఉండేవి. నేను వాటిని తీసుకున్నాను. ఇప్పుడు వారు యుద్ధంను గూర్చి తెల్పుచున్నారు. ఉమయ్యా నన్ను యుద్ధ మైదానంలో చూసి నా మూర్ఖత్వపు పేరుతో అనగా ఓ అబ్దే అమ్రూ ! అని పిలిచెను. కాని నేను అతనికి ఎలాంటి సమాధానము ఇవ్వలేదు. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు అబ్దుర్రహ్మాన్ అని నామకరణం

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*


| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

చేసిరి. కావున అతడు నాతో నీతల్లి దండ్రులు నీకు పెట్టిన పేరును నీవు వదిలి వేయుదువా? అని ప్రశ్నించెను. అందుకు నేను అవును అని సమాధాన మిచ్చాను. అందుకు ఉమయ్యా నాకు రహ్మాన్‌ను గూర్చి ఎలాంటి అవగాహన లేదు అని అనెను. ఆ తరువాత ఉమయ్యా నన్ను రెండవసారి నా పేరుతో అనగా ఓ అబ్బుర్రహ్మాన్! అని పిలిచినప్పుడు నేను పలికాను. మొత్తానికి ఇక్కడ తెలియునదేమనగా, ఉమయ్యా వారిని వారి పాత పేరుతో పిలిచినప్పుడు తననే పిలుస్తున్నాడని తెలిసినప్పటికి వారు సమాధానం ఇవ్వకుండిరి. ఎందుకనగా పిలుచునట్టి వ్యక్తి వారిని ఒక విగ్రహానికి దాసుడా అని పిలిచెను. లేదా అతడుతన పాత పేరును వదిలివేసి చాలా కాలమైనందున బహుశా మరొకరిని పిలుస్తున్నారని భావించి ఉండ వచ్చును. కాని తరువాత ఉమయ్యా వారిని వారి ప్రస్థుత పేరుతో పిలిచినప్పుడు తననే పిలుస్తున్నారని అర్థం చేసుకొనిరి. అందుకే బహుశా సమాధానం ఇచ్చుటకు అతనివైపు చూసి ఉండవచ్చును. అప్పుడు ఉమయ్యా వారితో ఇట్లనిరి. ఒకవేళ నీమీద నాకు ఏదైన హక్కు ఉన్నచో అది నీ వద్ద ఉన్నటువంటి కవచంల కన్న ఎక్కువ గొప్పవాక్కును నేను కల్గి ఉన్నాను. పాత మిత్రువులు, కావున ఆ స్నేహ్నంను గూర్చి గుర్తు చేసెను. ఎందుకనగా అప్పటి వరకు వారు అపజయంను చవిచూసిరి. కావున తనను తాను రక్షించుకొనుటకు వారితో నీ ప్రోగుచేయుచున్న కవచలాల కన్న నా ప్రాణాలు కాపాడుటయే నీ కర్తవ్యం అని తెలిపెను. అందుకు వారు ఇట్లనిరి. అలా అయినచో సరే నేను మిమ్ము కాపాడెదను అని వారి చేతిలో ఉన్నటు వంటి కవచాలను క్రింద పడవేసి ఉమయ్యా మరియు అతని కుమారుడు అలీని రెండు చేతులతో తీసుకొని ముందకు వెళ్ళసాగెను. అప్పుడు ఉమయ్యా ఇట్లనెను. నేను ఈ రోజు బదర్‌లో చూసినట్టి దృశ్యములను నా జీవితంలో ఎన్నడు చూడలేదు. మరల ఉమయ్యా ఇలా ప్రశ్నించెను. ఎదరలో నిప్పుకోడి రెక్కలు ఉన్నటువంటి కవచంను ధరించిన వ్యక్తి ఎవరు? అని ప్రశ్నించెను. అందుకు నేను అతడు హంజా బిన్ అబ్దుల్ ముతల్లిబ్ అని సమాధాన మిచ్చాను. అందుకు ఉమయ్యా అతడే ఇలా స్వయముగా సిద్ధమయ్యాడా? , అతని వలనే మాకు చాలా నష్టం కల్గింది అని విన్నవించుకొనెను. మొత్తానికి వారి ఆలోచనలు వారికనుగుణముగా ఉండును. మరొక కథనములో ఈ విషయంను ఉమయ్యా కుమారుడు అడిగినట్లు గలదు. మొత్తానికి అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఇట్లనిరి. ఆ తరువాత నేను ఆ ఇరువురిని తీసుకొని వెళ్ళుచున్నాను. వారి చేతులు పట్టుకొని వారిని నడిపిస్తుండగా ఒక్కసారిగా హజ్రత్ బిలాల్ (రజి) నన్ను చూసెను. మక్కాలో ఉమయ్యా హజ్రత్ బిలాల్ (రజి)ను ఇస్లాంను వీడమని చాలా హింసించెను. ఉమయ్యాను చూడగానే అవిశ్వాసుల నాయకుడు ఉమయ్యా ఇక్కడే ఉన్నాడు, ఒకవేళ ఇతడు ప్రాణాలతో ఉన్నచో నేను ప్రాణాలతో ఉండను అని హజ్రత్ బిలాల్ గట్టిగా అరిచెను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ వారితో మీరు నా ఖైదీలను గూర్చి ఇలా ప్రచారం చేస్తున్నారా? అని అడిగిరి. హజ్రత్ బిలాల్ (రజి) పదే పదే ఇతడు ప్రాణాలతో ఉన్నచో నా ప్రాణాలకు ప్రమాదం అని అరువసాగెను. నేను కూడ పదే పదే పై విధముగానే ప్రశ్నిస్తూవారికి సమాధానము నిచ్చేవాడిని. ఆ తరువాత హజ్రత్ బిలాల్ (రజి) గట్టిగా ఇట్లు పిలిచిరి. ఓ దేవుని సహాయకులారా! ఇక్కడ అవిశ్వాసుల నాయకుడు ఉమయ్యా బిన్ ఖలఫ్ ఉన్నాడు. ఓ అల్లాహ్ సహాయకులారా! ఇక్కడ అవిశ్వాసుల నాయకుడు ఉమయ్యా బిన్ ఖలఫ్ ఉన్నాడు, ఒకవేళ ఇతడు ప్రాణాలతో ఉన్నచో నా ప్రాణాలకు ప్రమాదం అని గట్టిగట్టిగా అరిస్తూ అన్సారులను పిలిచెను. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) మరల ఇట్లనిరి. అన్సార్‌లు మూకుమ్మడిగా పరుగెత్తు కుంటూ వచ్చి మమ్ము చుట్టు ముట్టిరి. ఆ తరువాత హజ్రత్ బిలాల్ (రజి) తన ఖడ్గంతో ఉమయ్యా కుమారుడిపై దాడి చేయగా అతడు కుప్పకూలిపోయాడు. ఆ దృశ్యంను చూసి భయంతో ఉమయ్యా ఒక్కసారిగా అరిచెను, ఆ అరుపును గతంలో నేనెన్నడు వినలేదు. ఆ తరువాత అన్సార్‌లు తమ ఖడ్గాలతో వారి ఇరువురిపై దాడి చేసి వారిని హతమార్చిరి.

(సీరత్ హల్బియా సంపుటి 2, పుట 232-233, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

సహి బుఖారిలో ఉమయ్యా హత్యను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఈ విధముగా పేర్కొన్నారు. నేను ఉమయ్యా బిన్ ఖలఫ్‌కు ఒక లేఖ వ్రాసాను. దాని సారంశమేమనగా, మక్కాలో ఉన్నటువంటి నా కుటుంబ సభ్యులను, ఆస్థి పాస్తులను, సంపదను కాపాడినచో మదీనాలో ఉన్నటువంటి నీ సంపదను, ఆస్థులను మొ॥నవాటిని రక్షించెదను. ఆ లేఖలో నేను నా పేరు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ అని వ్రాయగా, అబ్దుర్రహ్మాన్ ఎవరో నాకు సరిగా తెలియదు, గతంలో నీకేదైన పేరు ఉన్నచో దానిని వ్రాసి పంపుము అని తిరిగి సమాధానం పంపెను. అందుకు నేను నా పేరును అబ్దే అమ్రూ అని వ్రాసి పంపాను. బదర్ యుద్ధంలో అతడు పాల్గొనుటకు వచ్చినప్పుడు నేను అక్కడ విశ్రాంతి తీసుకుంటున్న ముసల్మాను కాపాడుటకై ఒక పర్వతము వైపు వెళ్ళుచున్నాను. అనగా రక్షించుటకై కాపాల కాయుటకు నేను అక్కడికి ఆ పర్వతము వైపు వెళ్ళాను. తద్వారా శత్రువులు అటువైపు నుండి దాడి చేయకుండా అడ్డుకోవచ్చును. ఆ సమయంలో అక్కడ చుట్టు ప్రక్కల ఉమయ్యాను తిరుగడంను హజ్రత్ బిలాల్ చూసెను. వెంటనే అక్కడి నుండి వెళ్ళి అన్సార్‌లకు చెందిన ఒక బృందాన్ని ఏకం చేసి అదిగో అతడే ఉమయ్యా బిన్ ఖలఫ్. ఒకవేళ ఇతడు ప్రాణాలతో బయటపడినచో నా ప్రాణాలకు ముప్పు తలపెట్టును అని వారికి తెలిపెను. ఫలితముగా కొందరు అన్సార్‌లు బిలాల్‌తో కలసి ఉమయ్యాను వెంబడించుటకు బయలుదేరిరి. వారు నాతో పాటు ఉన్నటువంటి ఉమయ్యాను పట్టుకుంటారని నేను భయ పడ్డాను. బహుశా ఉమయ్యా మరియు అబ్దుర్రహ్మాన్‌లు పరస్పరం మాట్లాడుకొని ఉంటారు. అందుకోసమే అబ్దుర్రహ్మాన్ ఉమయ్యాతో నేను నిన్ను ఖైదీగా పట్టుకుంటాను అని తెలిపెను. ఆ విధముగా నేను ఉమయ్యా మరియు అతని కుమారుడిని ఖైదీలుగా పట్టుకున్నాను. కాని ముసల్మానుల సైన్యం బిలాల్‌తో వచ్చినప్పుడు నేను ఉమయ్యా కుమారుడిని వదిలి పెట్టాను. ఫలితముగా ముసల్మానులు అతడితోనే పోరాడుతుండగా ఉమయ్యాను కాపాడవచ్చునని, అక్కడి నుండి తప్పించవచ్చునని భావించెను. కాని వారు ఉమయ్యా కుమారిడిని హతమార్చిరి. ఆ తరువాత వారు మమ్ములను వెంబడించెను. మేము వేసుకున్న పథకంను అనగా ఉమయ్యాను కాపాడవలెనను పథకంను కార్యరూపం దాల్చనివ్వలేదు. ఉమయ్యా చాలా లావుగా ఉన్నందున త్వరగా అటు ఇటు పరుగెత్తలేక పోయాడు. చివరికి ముసల్మానులు మా వద్దకు చేరుకోగానే నేను ఉమయ్యాతో కూర్చోమన్నాను. అందుకు అతడు కూర్చొనెను. అతనిని కాపాడుటకు నన్ను నేను అడ్డుపెట్టు కున్నాను. కాని వారు నా క్రింది నుండి అతని శరీరంలోకి ఖడ్గమును



దించిరి. అలా ఉమయ్యను చివరికి హతమార్చిరి. వారిలో ఒకరు తమ ఖడ్గముతో నా కాలును గాయపర్చిరి. కథకుడు ఇబ్రాహీం ఇలా తెలిపెను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఈ ఘటన వలన తన కాలికి ఏర్పడిన గాయపు గుర్తును వారు తరుచుగా మాకు చూపించేవారు.

(సహి బుఖారి కితాబుల్ వకాల్తా, దారుల్ ఇస్లాం, హదీస్ 2301)

ఉమయ్య మరియు అతని కుమారుడిని ఎవరు హతమార్చారు అనే విషయంను గూర్చి ఒక ప్రచారం గలదు. ఉమయ్యను అన్సార్ తెగకు చెందిన బనూ మాజాన్ కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి హతమార్చెను. కాని ఇబ్నే హష్షామ్ మాత్రం ఉమయ్యను హజ్రత్ ముఆజ్ బిన్ అఫ్రా, ఖారిజ బిన్ జైద్, ఖుబైబ్ బిన్ ఉసాఫ్ (రజి)లు కలసి హతమార్చిరని పేర్కొనెను. ఏ అనుచరుడిని గూర్చి ప్రస్తావించడం జరుగుతుందో వారు కూడ అందులో పాల్గొనిరి. మరి కొన్ని కథనాల ప్రకారం హజ్రత్ బిలాల్ (రజి) హతమార్చినట్లు గలదు. కాని వాస్తవమేమనగా పైన పేర్కొనబడిన అనుచరులందరు ఉమయ్య హత్యలో పాల్గొన్నారు. ఉమయ్య కుమారుడిని మాత్రం హజ్రత్ బిలాల్ (రజి) తన ఖడ్గముతో దాడి చేసి క్రింద పడవేసెను. ఆ తరువాత అతనిని అమ్మార్ బిన్ యాసిర్(రజి) హతమార్చెను. (షరహ్ జర్కాని, అలల్ మవాహిబు అల ద్దీనియత్ సంపుటి 2, పుట 296, )

మరి కొన్ని కథనాలు కూడ గలవు. కాని వాటితో ప్రస్తావించ బడుచున్న అనుచరుడికి ఎలాంటి ప్రత్యక్ష అనుబంధము లేదు. వాటిలో వీరి ప్రస్తావన గలదు. కావున నేను మన చారిత్ర విశేషాలు తెలుపడం కోసం ఆ ఘటణలను కూడ మీ ముందు ప్రస్తావించుచున్నాను.

ఖుబైబ్ బిన్ అబ్దుర్రహ్మాన్ ఇట్లు ఉల్లేఖించిరి. మా తాతా గారైన హజ్రత్ ఖుబైబ్ (రజి) గారికి బదర్ యుద్ధంలో ఒక గాయమైనది. ఆ గాయం వలన వారి ప్రక్కటెముక ఒకటి విరిగిపోయింది. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన ఉమ్మును మా తాతాగారి ప్రక్కటెముకకు అంటించిరి. ఆ తరువాత ఆ ప్రక్కటెముకను దాని అసలు స్థానంలో పెట్టి సరిచేసిరి. ఫలితముగా హజ్రత్ ఖుబైబ్ (రజి) నడవసాగిరి.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఖుబైబ్ (రజి) ఈ విధముగా తెలిపారు. ఒక యుద్ధంలో నా భుజంపై నుండి కడుపు వరకు ఒక పెద్ద గాయం ఏర్పడింది. ఫలితముగా నా చేయి వ్రేలాడడం మొదలు పెట్టింది. అప్పుడు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనగా హుజూర్ (స) ఆ ప్రాంతములో తన శుభప్రదమైన ఉమ్మును అంటిపెట్టి ఆ భుజాన్ని సరి చేసిరి. ఫలితముగా నా భుజం కూడ గతంలో వలే పనిచేయసాగింది. పైగా గాయపు ఆనవాళ్ళు కూడ కనుమరుగైయ్యాయి. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 152, ఖుబైబ్ బిన్ ఇసాఫ్‌దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2008)

వారి మరణంను గూర్చి ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ ఖుబైబ్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలంలో మృతి చెందినారు. కాని మరి కొన్ని కథనాలలో హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్ కాలంలో మృతి చెందినట్లు గలదు.

(అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 2, పుట 224, ఖుబైబ్ బిన్ ఇసాఫ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2005)

మొత్తానికి అల్లాహ్ తాలా ఈ అనుచరులందరి స్థాయిని పెంచుగాకా!

ఇప్పుడు నేను ముగ్గురు మృతుల గురించి మీ ముందు ప్రస్తావించెదను. ఆ తరువాత వీరి జనాజ నమాజ్‌ను కూడ చదువించెదను.

వారిలో మొదటివారు రషీద భేగం గారు, భర్త సయ్యద్ ముహమ్మద్ సర్వర్ రబ్వా గారు. 24 ఆగష్టువ తేదిన 74 సంవత్సరాల వయస్సులో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి తాత ముత్తాతలు కశ్మీర్‌లోని చార్‌కోట్ నుండి ప్రస్థానం చేసి పాకిస్తాన్‌కు చేరుకున్నారు. రషీద భేగం గారి తండ్రి రైల్వే ఉద్యోగి. కాని రషీద భేగం 5 సంవత్సరాల వయస్సులో ఉండగానే వారు మృతిచెందిరి. ఆ తరువాత రషీద భేగం తల్లిగారు ఒంటరిగా ఎంతో కష్టపడి, శ్రమించి వారి పిల్లలను పెంచి పోషించినది. రషీద భేగం వంశంలో అహ్మదియ్యత్ వారి తాత గారైన ఫతహ్ ముహమ్మద్ గారి ద్వారా వ్యాపించినది. వీరు స్వయముగా ఖాదియాన్ చేరుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ ఖాజి అక్బర్ (రజి) గారి ద్వారా బైఅత్ చేయు భాగ్యమును పొందిరి. ఖాజి గారు 1894లో సంభవించినటు వంటి సూర్యచంద్ర గ్రహణాల సంకేతాలను చూసి తమ కుటుంబ సభ్యులకు మరియు గ్రామస్థులకు ఈ సంకేతం ద్వార తెలియునదేమనగా ఇమాం మహ్ది అలైహిస్సలాం అవతరించారని తెలియజేశారు. హజ్రత్ ఖాజి ముహమ్మద్ అక్బర్ గారితో వారి కుటుంబ సభ్యులు బంధువు మిత్రువులు కూడ బైఅత్ చేయు భాగ్యమును పొందారు. రషీద భేగం గారి కుమారుడు ముహమ్మద్ జకరియ్యా గారు లైబీరియాలో ముబల్లిఘ్‌గా సేవలందిస్తున్నారు. వారిట్లనిరి. మా తల్లి గారు చందాలను క్రమబద్ధముగా చెల్లించేవారు. చందాలు చెల్లించుటకు ఆవేదన పడుతూ ఉండేవారు, చందా పూర్తిగా చెల్లింపు జరిగిందా? లేదా అని అడిగి తెలుసుకునేవారు. పిల్లల క్రమశిక్షణ విషయంలో కూడ చాలా శ్రద్ధ చూపేవారు. పిల్లలు తిరుగుబోతులు కాకూడదని, బయటి వారి వలన చెడు సహసాలకు అలవాటు పడకూడదని చాలా జాగ్రతలు తీసుకునేవారు. మా బాల్యంలో మా తండ్రి గారు మా సోదరులను మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ సలుపమని ప్రత్యేక శ్రద్ధ చూపించినప్పుడు ప్రత్యేకముగా ఫజర్ నమాజ్ విషయంలో మా తల్లి గారు మమ్ములను సిద్ధము చేసి మస్జిద్‌కు పంపేవారు. ఖిలాఫత్ పట్ల వారికి చాలా ప్రేమ అభిమానం, స్వచ్ఛత ఉండేది. ఎంతో ఆసక్తిగా జుమా ప్రసంగాలను వినేవారు. అందులోని ముఖ్య విషయాలను వ్రాసుకునే వారు. ఆ ముఖ్య విషయాలను పిల్లలకు వినిపించి వారితో చర్చించేవారు. అదే విధముగా రషీద భేగం గారి పెద్ద కుమార్తే ఇలా తెల్పిరి. మృతి చెందు వరకు వారు నమాజ్‌ల వైపు పూర్తి శ్రద్ధను చూపించారు. పెద్ద పెద్ద నమాజ్‌లు వారు సల్పేవారు. ఎలాంటి ఆలోచనను కలుగనివ్వలేదు. నమాజ్ సల్పిన వెంటనే వారి ఆరోగ్యం క్షిణించసాగింది. వారిని ఆసుపత్రికి తరలించినప్పటికి వారి గుండే ఆగిపోవడం వలన అల్లాహ్ తాలా సన్నిధికి చేరుకున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన 1/8 వంతు వసియ్యత్ చేశారు.

వారి 5గురు కుమారులకు జీవిత సమర్పిత భాగ్యం లభించినది. వారి ఇద్దరు కుమారులు ముహమ్మద్ మొహసిన్ తబస్సుమ్ మరియు ముహమ్మద్ మోమిన్ గార్లు వక్ఫేజదీద్ ముఅల్లిమ్‌గా రబ్వాలో సేవలందిస్తున్నారు. మరో ఇద్దరు కుమారులు దావూద్ జఫర్ గారు, మరియు జకరియ్యా గారు మురబ్బి సిల్‌సిలాగా సేవలందిస్తున్నారు. మరొక కుమారుడు ఆసిఫ్ గారు వక్ఫేనౌలో ఉన్నారు. ఖిలాఫత్ గ్రంథాలయంలోని కంప్యూటర్ భాగంలో పని చేయుచున్నారు. ముహమ్మద్ జకరియ్యా గారు ప్రస్తుతం లైబీరియాలో మురబ్బిగా సేవలందిస్తున్నారు. వారి తల్లి జనాజ నమాజ్‌లో పాల్గొనలేక పోయారు. వారు కూడ చాలా గొప్పసహనాన్ని ప్రదర్శించారు. బయటి దేశాలలో ఉన్నటువంటి తమ డ్యూటిని కూడ వారు ఎంతో బాధ్యతతో నిర్వహించారు. నేను పని చేయలేను, నేను అక్కడికి వెళ్ళలేను అనే భావనలను ఎన్నడు కూడ కల్గించలేదు. అల్లాహ్ తాలా వారి పిల్లలకు సహనంను అనుగ్రహించుగాకా!వారి పెద్ద కుమారుడు లైబేరీయాలో ఉండడం వలన తమ తల్లిని చివరి చూపు చూసుకోలేక పోయాడు. అల్లాహ్ తాలా వారి పిల్లలందరికి వారి తల్లి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా! వారి తల్లి స్థాయిని కూడ పెంచుగాకా!.

రెండవ జనాజ నమాజ్ ముహమ్మద్ శంషీర్ గారిది, వీరు నాంజి ఫజ్జికి సదర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరు సెప్టెంబర్ 5వ తేదిన మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1952వ సంవత్సరములో జన్మించిరి. మరియు వారి తండ్రితో పాటు 1962లో లాహోరి జమాఅత్ నుండి వచ్చి బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి. ఫజ్జిలో లాహోర్ జమాఅత్‌కు చెందిన వారు అనేకులు గలరు. మొత్తానికి వారి

తండ్రితో కలసి 1962లో ఖిలాఫత్ బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. ఆ విధముగా వారు ఫజ్జి జమాఅత్‌కు ప్రారంభ సభ్యులుగా నిలిచారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి చాలా కాలం వరకు జమాఅత్‌కు సేవ చేయు భాగ్యం లభించినది. జమాఅత్ అహ్మదియ్య మారు, సూవ, నాది, లటూకాలో మస్జిద్ నిర్మించు భాగ్యం కూడ లభించినది. 2010 నుండి వీరు మృతి చెందు వరకు నాది జమాఅత్‌కు సదర్‌గా బాధ్యతలు చేపట్టారు. చాలా కాలం వరకు నేష్నల్ సెక్రటరి ఇషాఅత్ కూడ సేవలందించారు. అంతేగాకుండా వీరు లట్టూలో ఉన్నటు వంటి అహ్మదియ్య ముస్లిం ప్రైమరి స్కూల్‌కు చైర్మన్‌గా కూడ సేవలందించిరి. ఎంతో స్వచ్ఛత గలవారు, ఖిలాఫత్ అహ్మదియ్య పట్ల చాలా ఆధారాభిమానాలు గలవారు. వీరి గుర్తుగా భార్య రజ్యా ఖాన్ గారు, కుమార్తె నాదియా నఫీస్ గార్లు గలరు. అల్లాహ్ తాలా వీరిని క్షమించుగాకా! వీరి స్థాయిని పెంచుగాకా! వీరి పిల్లలకు కూడ సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుగాకా!

మూడవ జనాజ నమాజ్ ఫాతిమా ముహమ్మద్ ముస్తఫా గారిది. వీరు నార్వేకు చెందిన కర్ దస్తాన్‌కు చెందినవారు. వీరు జూన్ 13వ తేదిన 88 సంవత్సరాల వయస్సులో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వీరిని గూర్చిన సమాచారం వివరాలు చాలా ఆలస్యముగా అందినందున పరోక్ష జనాజ నమాజ్ కూడ చాలా ఆలస్యముగా చదువించడం జరుగుతుంది. వీరు 2014లో బైఅత్ చేశారు. వీరికి ముగ్గురు కుమార్తెలు, 5గురు కుమారులు గలరు. వీరిలో కేవలం ఒకే ఒక్క కుమార్తె బెరిఫాన్ ముహమ్మద్ సయీద్ గారు అహ్మదీయులు. ప్రస్తుతం వీరు నార్వేలో ఉన్నారు. ఈ కుమార్తె ఇట్లనిరి. నేను 1999లో నార్వేకు వచ్చాను. ఇక్కడ ప్రారంభములో చాలా కష్టాలను ఎదుర్కొన్నాను. అందుకోసమే మా తల్లిగారు నాకు సహాయం అందించుటకు కర్‌దిస్తాన్ నుండి నార్వేకు వచ్చారు. మా తల్లిగారు అంతగా చదువుకోలేకున్నను వారికి అనేక ఖుర్ఆన్ సూరాలు, అనేక హదీస్‌లు గుర్తున్నాయి. చదువుపై వారికి ఎంతటి ఆసక్తి ఉందనగా 40 సంవత్సరాల వయస్సు తరువాత కూడ వారు ఎంతో ఇష్టంతో కష్టపడి చదవడంను, వ్రాయడంను నేర్చుకున్నారు. వారి జీవితంలోని ముఖ్యమైన ఘట్టం ఏదైన ఉన్నచో అది కేవలం ప్రతి నమాజ్‌ను దాని నిర్ణయిత సమయంలోనే చెల్లించడం.అదే విధముగా చాలా అధికముగా ఉపవాస దీక్షలను పాటించేవారు. పైగా ఉపవాసాలు లేని వారి పేరున కూడ ఉపవాసాలు ఉండేవారు. ఉపవాస శక్తి లేని వారి కొరకు. వారికి సహాయం చేయు గుణం ఎంతగా ఉండేదనగా, ఇరాక్‌లో 50 మైళ్ళ దూరం వరకు కాలి నడకన వెళ్ళుతూ ఆసుపత్రికి తీసుకవెళ్ళుటకు ఎవరు లేని నిస్సహాయులను ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించేవారు. ఆపై వారికి ఆర్థిక సహాయం అందించేవారు. మరల ఇట్లనిరి. వారు మృతి చెందిన తరువాత వివిధ జాతులకు చెందిన అనేక మంది మహిళలు వారిని గూర్చి నాకు లేఖలు వ్రాసారు. ప్రత్యేకించి పాకిస్తాన్‌కు చెందిన మహిళలు కొందరు ఏడుస్తూ ఆమే మాలో ఒక ప్రత్యేక అనుబంధాన్ని నింపిందని లేఖలు వ్రాసారు. మరల ఇట్లనిరి. నేను జన్మించినప్పటి నుండి తల్లితోనే ఉన్నాను. వారి సద్గుణాలను, సత్కార్యపు భావాలను దగ్గరి నుండి చూడునట్టి భాగ్యము లభించినది. ఎవరిని గూర్చి కూడ ఏనాడు ఎలాంటి చెడు అభిప్రాయమును తమ మనస్సులో నిలుపుకోలేదు. పెద్ద పెద్ద పొరపాట్లను తప్పిదాలను కూడ క్షేమించుటకు సిద్ధముగా ఉండేవారు. నీకు వ్యతిరేకముగా నీవే సాక్ష్యము చెప్పుకోవలసి వచ్చినను నిజాన్ని చెప్పుమని మాకు బాల్యం నుండే నేర్పేవారు. ఒకవేళ నీ కన్నులు గాని , నీ చేతులు గాని ఏదైన తప్పుడు పని చేసినచో అది తప్పుడు పని అని చెప్పుకునేంత ధైర్యము నీలో ఉండాలి అని పదే పదే తెలిపేవారు. అందరిని చిరునవ్వుతో పలుకరిస్తుంటుంది. ఎల్లప్పుడు దుఆలు చేస్తూ ఉండేవారు. వారికి అల్లాహ్ తాలా మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. బహుశా ఈ కారణం వలనే కావచ్చు అల్లాహ్ తాలా మా తల్లిగారికి వర్తమాన ఇమాం బైఅత్ చేయు భాగ్యమును అందించాడు.

మరల వారి కుమార్తె ఈ విధముగా వ్రాసినది. 2007లో అనుకోకుండా ఒకసారి నాకు ఎం.టి.ఏ చానల్ కనిపించినది. ఆ తరువాత మాయమైపోయింది. ఎంత ప్రయత్నించినను చాలా కాలం వరకు ఆచూకి లభించలేదు. మూడు సంవత్సరాల తరువాత ఒకరోజు అనుకోకుండా ఎం.టి.ఏ అరబియా కనిపించినది. అందుకు నేను సంతోషంతో ఇంట్లో అరిచాను. ఎం.టి.ఏ చానల్ కనిపించినదని మా తల్లిగారిని పిలిచాను. ఈ చానల్: కొరకు గత మూడు సంవత్సరాలుగా అన్వేషించడం జరిగింది. అందుకే తల్లిగారిని ఎం.టి.ఏ వినుటకు, చూచుటకు పిలిచాను. ఎందుకనగా ఈ చానల్ వారు మాత్రమే మేము ఎదురు చూస్తున్న ఇమాం మహ్ది మరియు మసీహ్ మౌవూద్ అవతరించరాని తెల్పుచున్నారు. మా తండ్రి గారు కూడ ఈ విషయాన్నే పదే పదే తెలిపెవారు. కొన్ని రోజుల తరువాత మా తల్లి గారు ఈ విషయానిన మా ఇతర సోదర సోదరీమణులకు కూడ తెలియ జేసింది. కాని వారి నుండి సరైన సమాధానం రాకపోవడమే గాకుండా వారు అన్న మాటలకు మా తల్లిగారి ముఖము బాధతో మారిపోయింది. అయినా కూడ వారి మాటలు పట్టించుకోకుండా క్రమం తప్పకుండా ఎం.టి.ఏ కార్యక్రమాలను వీక్షించేవారు. మరల వారిట్లనిరి. ఆ తరువాత మా తల్లి గారు కర్‌దిస్తాన్ వెళ్ళినప్పుడు మా సోదరులు అన్న మాటలకు మా తల్లిగారి మనస్సు చిన్నబోయినది. ఆపై నాకు వ్యతిరేకముగా మారింది. ఆ తరువాత నా వద్దకు వచ్చినప్పుడు నన్ను కూడ ఎం.టి.ఏ చూడకూడదని అడ్డుకునేవారు. కాని నేను బైఅత్ చేసిన తరువాత నా పరిస్థితులు చాలా భయంకరముగా మారాయి. మా తల్లితో మా సోదర సోదరీమణులు నీ కుమార్తె అవిశ్వాసురాలైనది అనేవారు. అలా మా సోదరసోదరీమణుల వద్దకు ఎప్పుడు వెళ్ళినను నాకు వ్యతిరేకముగా మారిపోయి నా వద్దకు వచ్చేవారు. కాని నా వద్దకు వచ్చిన తరవాత మాత్రం ఎం.టి.ఏ చూసేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖసీదలు వారికి చాలా ఇష్టం. వాటిని విన్న ప్రతిసారి రోధించేవారు. ఒకరోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ఖసీదను యా అయినా ఫైజిల్లాహి వల్ ఇర్ఫాని ని నోటిలో చదువుతుండగా నేను ఇలాంటి ఖసీదను వ్రాసిన వారిని అవిశ్వాసుడని అనవచ్చునా? అని అడుగగా, చాలా కోపంతో నా వైపు తిరిగి చూసి ఇలాంటి వ్యక్తిని అవిశ్వాసుడని ఏ దుష్టుడు అంటాడు అని మందలించినది. అప్పుడు నీ ఇతర సంతానం కూడ అలా అనేవారిలోనే ఉన్నారని చెప్పాను. అది విని మౌనం వహించినది. మరల నేను నా తల్లితో ఇలా అన్నాను. నీవు నీ విశ్వాస పటిష్టత విషయంలో విశిష్టతను కల్గిన దానివి. అలాంటి నీవు అల్లాహ్‌కు భయపడుచున్నావా? లేక నీ పిల్లలకు భయపడుచున్నావా? అని ప్రశ్నించాను. నా ప్రశ్నకు నా తల్లి గారు చాలా ప్రభావితురాలైనను ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఆ రోజు రాత్రియే నన్ను పిలిచి అహ్మదీయుల మిషన్ హౌజ్‌కు ఫోన్ చేసి మేము బైఅత్ చేస్తామని తెల్పుమని నాతో అన్నారు. అందుకు నేను ముందుగా నీవు బాగా ఆలోచించుకో, ఎందుకనగా పటిష్ట విశ్వాసంను కల్గి ఉండవలసి ఉంటుందని తెలిపాను. మొత్తానికి బహుశా ఆమే రాత్రియంతయు దుఆలు చేస్తూ , ఆలోచించి ఉండవచ్చు, ఉదయం కాగానే నేను బైఅత్ చేయాలని నిశ్చయించుకున్నాను అని మరల తన అభిప్రాయమును తెల్పినది. అలా మొత్తానికి ఆమే బైఅత్ చేసింది.

2016లో నేను నార్వేకు వెళ్ళినప్పుడు నన్ను కూడ కలిసింది. ఖలీఫా గారితో భేటి అయినందున చాలా సంతోషించ సాగింది. ఖిలాఫత్ పట్ల కూడ వారికి చాలా అభిమానం ఉన్నదని వారిని గూర్చి అనేకులు చెప్పారు.

అల్లాహ్ తాలా వారిపై కరుణను కురిపిస్తూ వారి స్థాయిని పెంచుగాకా!, వారి కుమార్తె విశ్వాసాన్ని కూడ పటిష్ట పర్చుగాకా!, వారి పిల్లలకు , ఇంకా అహ్మదీయులు కాని వారి పిల్లల మనస్సును కూడ అల్లాహ్ తాలా అహ్మదియ్యత్ కొరకు తెరుచుగాకా!, వారి తల్లిగారి దుఆలు వారికి లాభమును చేకూర్చును గాకా! (ఆమీన్).

(2వ పేజి తరువాత) కావున అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహములను, మరియు ఈ మాసము నుండి ప్రయోజనములు పొందువారము కావలెయును. అల్లాహ్ తాలా చూపు మన హృదయముల లోతుల వరకు గలదని గుర్తుంచుకోవలెను. అతడు మన ఉద్దేశమును ఎరుగును. మన కర్మలను మన ఉద్దేశముల ప్రకారము చూడును. అల్లాహ్ తాలా భీతిని ఏర్పరచుకొను ఉద్ధేశముతో మస్జిదులను ఆవాసపరచుచు ఆరాధనల వైపు దృష్టి సారించవలెను. తర్వాత ఈ మాస ఆరాధనలను జీవిత భాగములుగా చేసుకొనుటకు ప్రయత్నించవలెను. తహజ్జుద్ అలవాటు పడినచో లేదా పగలు అదనపు నమాజులు సలుపుచు అలవాటు పడినచో ఈ అలవాటును శాశ్వతముగా అవలంభించుటకు కృషి చేయవలెను. అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో ఇట్లు నుడివెను.

يَا أَيُّهَا النَّاسُ اعْبُدُوا رَبَّكُمُ الَّذِي خَلَقَكُمْ وَالَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ

ఓ ప్రజలారా! మీరు దైవభీతి పొందుటకు మిమ్ములను, మీ కంటే పూర్వము యున్న వారిని పుట్టించిన వానిని మీరు ఆరాధింపుము. (అల్‌బఖరహ్ : 22)

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయము పట్ల ఒక చోట ఇట్లనిరి. ఓ ప్రజలారా! మిమ్ములను పుట్టించిన వానిని మీరు ఆరాధింపుము.(హకీకతుల్ వహీ రుహాని ఖజాయిన్ సంపుటి22,పుట340)

మరల ఇలా తెల్పిరి: మిమ్ములను పుట్టించినవాడే ఆరాధనకు అర్హుడు. అనగా సజీవముగా నుండువాడు అతడే, అతనినే ఆరాధించుము. అల్లాహ్ తాలాతో ప్రత్యేక సంబంధము కలిగి యుండుట, ఇతర వస్తువులను అతనికి ఎదురుగా శూన్యముగా భావించుటయే విశ్వాసము. (మల్ఫూజాత్ సంపుటి10, పుట 331, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

విద్యా, విశ్వాసపరమైన ఆలోచనలు వచ్చినచో మనలను పుట్టించినవాడే అల్లాహ్ అని మనకు తెలుసు. అల్లాహ్‌యే సదా యుండువాడు, జీవించు దేవుడు. దుఆలను వినును, అందుకే అతనినే ప్రేమించవలెను. అయినను అల్లాహ్ తాలాతో ఏర్పరచుకోవలసినంత అనుబంధమును మనలోని అధికులు ఏర్పరచుకోరు. ఇతర ప్రతి సంబంధమును ఆ సంబంధము శూన్యముగా చేయవలెను. రమజాన్‌లో ఒక వాతావరణ ప్రభావములో ఇటువైపు అడుగులు పడడం మొదలగును. కాని రమజాన్ తర్వాత అధికులతో జరుగునదేమనగా ఈ అడుగులు క్రమేణ పూర్తిగా నిలిచిపోవును. కావున అల్లాహ్ తాలా తప్ప ప్రతి ఒక్కటి శున్యమని ఆచరణాత్మకంగా నిరూపించుటకు మనమందరం ప్రయత్నించవలెను, ఈ విషయం అర్థం చేసుకొనుటకు మన హృదయాలలో దైవభీతి తప్పక కల్పించుకొనవలెయును. మీహృదయాలలో దైవభీతి కల్గుటకు అల్లాహ్‌నే ఆరాధించుము అని అల్లాహ్ తాలా పై సూక్తిలో తెల్పడం జరిగినది. ఆరాధనల ముఖ్యోద్ధేశము కేవలం అల్లాహ్‌ను గుర్తించడమే కాదు, తద్వారా దైవభీతిని కల్పించుకొని తమ ఆధ్యాత్మిక ఉన్నతస్థాయిలను కూడ పొందవలెయును. అల్లాహ్ తాలా గుణాల ఆవశ్యకతను కూడ పొందవలెయును. గుణాల ఆవశ్యకతను తెలసుకొనప్పుడే అల్లాహ్ ముందు అన్ని వస్తువులు శూన్యమవుతాయి లేదా శూన్యమవగలవు. ఉదా॥ అల్లాహ్ తాలా ఇచట మీ పోషకున్ని ఆరాదించుము అని ఆదేశించినాడు. పోషకుడు అనేది అల్లాహ్ యెక్క సంరక్షించు, జనింపజేయు లక్షణము. మరల నెమ్మది నెమ్మదిగా పెరుగుదలను ఇస్తుంది, దానిని వృద్ధి చేస్తుంది. కావున ఇచట అల్లాహ్ తాలా మీ పోషకున్ని ఆరాధించుము అని ఆదేశించుటలో మీ భవిష్యపు వృద్ధులన్ని మీ పోషకునితోనే అనుసంధానం చేయబడినవని , అతనితోనే ముడిబడి యున్నవని తెల్పడమైనది. కావున ఎప్పుడైతే నీవు ప్రత్యేకమైన శ్రద్ధతో అతనిని ఆరాధించెదవో అప్పుడు పోషక లక్షణాల సాధారణ అనుగ్రహం వలన ప్రాపంచిక, ప్రకృతి సిద్ధమైన లాభాలతో పాటు మీ ఆధ్యాత్మిక శక్తులలో కూడ వృద్ధి మరియు పోషణ కూడ జరుగును. కావున ఎప్పటి వరకైతే మన ఆధ్యాత్మిక స్థితులు అభివృద్ధి చెందవో, లేదా చెందకుండ ఉండునో అప్పటి వరకు మన ఆరాధనల హక్కులను నెరవేర్చడం లేదనె సందేశము మనకు ఇందులో గలదు. ఫలితముగా మనము మన పోషకుని ఆధ్యాత్మిక పోషణనల ప్రయోజనంల నుండి ప్రయోజనం పొందజాలము. మనము మన పోషకుని భావము తెలుసుకొని అతని లక్షణముతో ఆధ్యాత్మికముగా ప్రయోజనము పొందినప్పుడే దైవభీతిలో వృద్ధి చెందగలము. దైవభీతిలో వృద్ధి చెందినప్పుడే మన ఆరాధనలు రమజాన్ వరకు మాత్రమే పరిమితమై యుండక సంవత్సరం పొడుగునా, జీవితాంతం కొనసాగును. ఈ ఆలోచనతో మనము మన ఆరాధనల వైపు దృష్టి సారించవలసిన అవసరమున్నది.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. అసలు విషయమేమనగా మానవున్ని పుట్టించు ముఖ్య ఉద్ధేశము, కారణము ఇదే. మరో చోట వమా ఖలక్తుల్ జిన్న వల్ ఇన్స ఇల్లా లియాబుదూన్ అనెను.( అజ్జారియాత్:57) అనగా ఒక వ్యవసాయదారుడు భూమిని శుభ్రముగా చేసినట్లు మానవుడు అలసత్వము, తొంటరితనమును దూరము చేసినప్పుడు దానిని ఆరాధన అని అనవచ్చును. ( మల్ఫూజాత్ సంపుటి2, పుట 64-65, ఎడిషన్ 1985, లండన్)

మరల ఇలా తెల్పిరి: మిమ్ము పుట్టించుటలో అల్లాహ్ తాలా యెక్క ఉద్దేశమేమనగా మీరు కేవలం అతనినే ఆరాధించండి, మరియు అతని వారులు గమ్ము. ప్రపంచము మీ లక్ష్యము కాకూడదను విషయమును అర్థము చేసుకోవలసిన అవసరం మీకు ఎంతైనా గలదు. మరల ఇలా తెల్పిరి: నేను పదే పదే ఈ విషయమును ఎందుకు తెల్పుచున్నాను అనగా నాదృష్ఠిలో ఉన్న విషయం కేవలం ఇదియే, దీనికొరకే మానవుడు పుట్టించబడినాడు, మరియు ఈ దీనిని నుండే అతడు దూరంగా ఉ న్నాడు. (మల్ఫూజాత్, సంపుటి1, పుట 183-184)

ఇటు వైపు చాలా శ్రద్ధ చూపించవలసి ఉన్నది

నాకు ఎప్పుడైన ఎవరైన పదవిదారులు, కార్యనిర్వహకుల గూర్చి వారు నమాజ్‌లు చదవడం లేదని , మస్జిద్‌కు రావడం లేదని, మరి కొందరు గృహాలలో కూడ నమాజ్‌లు సల్పడం లేదని వారి భార్యలే నాకు సమాచారం అందించినప్పుడు నా మనసుకు చాలా బాధ కల్గుతుంది. కావున మనకు మన ఆరాధానల వైపు శ్రద్ధ చూపించవలసిన అవసరం గలదు. అలా కానిచో మనలో విశ్వాసం జనించదు. విశ్వాసం లేనిచో మనము అల్లాహ్ హక్కులను, అతని జీవరాశుల హక్కులను నెరవేర్చలేము. పైగా మనము జమాఅత్‌కు కూడ ఏవిధముగా ప్రయోజనం చేకూర్చలేము. మనవృత్తిలో కూడ ఎలాంటి శుభములు కల్గవు. కావున అల్లాహ్ తాలా శుభములను పొందుటకు, ఆధ్యాత్మిక ప్రగతిని సాధించుటకు అనుక్షణం జాగరూకులుగా యుండుచు మన ఆరాధనలను పర్యవేక్షించుచు, రక్షించుకోవలసిన అవసరముంది.

అల్లాహ్ తాలా మరో ఆదేశము మన కొరకు ఇట్లు గలదు. యా అయ్యుహల్లజీన ఆమనూ లా తఖూనుల్లాహ్ వర్రసూల వతఖూనూ అమానాతికుమ్ వ అన్‌తుమ్ తాలమూన్ అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ తాలా, అతని ప్రవక్త పట్ల అన్యాయముగా వ్యవహరించకుము. లేనిచో మీరు మీ పట్ల కూడ అన్యాయముగా వ్యవహరించువారగుదురు.

ఇది అతి శ్రద్ధ వహించదగిన, ముఖ్యమైన ఆదేశము. అన్యాము

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

కేవలము పెద్ద పెద్ద విషయములు లేదా కార్యములలోనే కాదు, చిన్న చిన్న విషయములు, కార్యముల నుండి పెద్ద పెద్ద విషయములు, కార్యముల వరకుండును.

ఒక పవిత్ర జమాఅత్ స్థాపించుటకు వచ్చిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ బైఅత్ నిబంధనలలోని రెండవ నిబంధనలో ప్రత్యేకముగా అన్యాయము చేయకూడదని, దానితో దూరముండవలెనని మనతో ప్రతిజ్ఞ చేయించిరి. (సేకరణ: ఇజాలె అవ్హాం, రుహాని ఖజాయిన్ సంపుటి3, పుట563-564)

ప్రతి దుష్కార్యము, అది చిన్నదైనను లేదా పెద్దదైనను దుష్కార్యమే. కాని కొన్ని దుష్కార్యములు ఎలా నుండుననగా అవి ఇతర దుష్కార్యములను కూడ పుట్టించును. ఇటువంటి దుష్కార్యములలో ఒక దుష్కార్యము అన్యాయము. అన్యాయము చేయు అలవాటు అనంతరం న్యాసములలో, కర్తవ్యములను నిర్వర్తించుటలో కూడ అన్యాయము చేయించును. కనుక అన్యాయము చేయువాడు అల్లాహ్ తాలా హక్కులు చెల్లించలేడు, ప్రజల హక్కులు కూడ చెల్లించలేడని అల్లాహ్ తాలా తెలిపెను. ఒక అన్యాయుడు నేను నమాజ్‌లు సల్పుతున్నాను, ఆరాధనలు చేయుచున్నానని లక్షల సార్లు చెప్పుకుంటు తిరిగినను ఒక వ్యక్తి అన్యాయము చేసుకుంటు విశ్వాసంను కల్గియుండడం మరియు హక్కులను నెరవేర్చడం అనునది ఏమాత్రం సాధ్యం కానిది. ఎందుకనగా నేను పైన పేర్కొనట్లుగా ఆరాధనల లక్ష్యము విశ్వాసంను పుట్టించుకోవడం, విశ్వాసం యెక్క అర్ధం అల్లాహ్ తాలా ప్రేమ, కోపము వలన అల్లాహ్ తాలా మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చడం, హక్కులను నెరవేర్చుటలో అన్యాయము జరిగినచో అది విశ్వాసం నుండి దూరం చేయును. ఫలితముగా ఇటువంటి వ్యక్తి దుఆలను కూడ అల్లాహ్ తాలా ఆమోదించడు. అన్యాయుడు ఒక ఆరాధకుడు అగుటను ఒక వైపు ఉంచితే కనీసం ఒక విశ్వాసి కూడ కాజాలడు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒక సందర్భమున ఇలా తెల్పిరి: ఏ వ్యక్తి హృదయంలో కూడ విశ్వాసం, మార్గభ్రష్టు తనం, నిజాయితి, మోసం కలసి ఉండవు. అదే విధముగా ఒక న్యాయస్థుడు మరియు అన్యాయస్థుడు ఒకే చోట ఉండలేరు. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట 320, ఉల్లేఖులు హాభీహురైరత హదీస్ నం8577, ప్రచురణ బేయిరూత్ 1998)

కావున విశ్వాసానికి చిహ్నము నిజాయితి మరియు న్యాయమును చెల్లించుట. అందుకొరకే మరో చోట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెల్పిరి: విశ్వాసిలో అసత్యం,అన్యాయం కాకుండ మరే చెడు అలవాట్లయిన ఉండవచ్చును కాని ఆ విశ్వాసిలో ఈ రెండు చెడులు మాత్రం ఉండవు. అసత్యం పలుకువాడు, అన్యాయము చేయువాడు ఏనాడు విశ్వాసి కాజాలడు. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి7, పుట 397, ఉల్లేఖులు అబూ అమామతుల్ బాహలి, హదీస్ నం22523, ప్రచురణ బేయిరూత్ 1998)

న్యాయాన్ని నెరవేర్చడం, అన్యాయాన్ని నివారించే వ్యాసం అంతులేనిది. అంతేగాకా వీటి ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను ఒక విశ్వాసి అర్దం చేసుకుంటాడని భావించుకోవచ్చును.ఆ విషయాన్ని అర్దం చేసుకొనుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఉపదేశం మనకు సహకరించును. వారు ( స.అ.సం) ఇలా తెల్పిరి: మూడు విషయాలలో ఒక ముసల్మాను హృదయం అన్యాయమునకు పాల్పడదు, అవి 1) దేవుని కార్యములో స్వఛ్ఛత, 2) ముసల్మానులందిరి క్షేమమును కోరుట, 3) సమాజంతో కలసి మెలసి ఉండుట. (సునన్ అద్దారమిల్ ముఖద్దమా బాబ్ ఇక్తదా బిల్ ఉలమా హదీస్ నం: 236, ప్రచురణ బేయిరూత్ ,లిబ్నాన్2000)

ఇందులో అల్లాహ్ తాలా యెక్క హక్కు గలదు, అతని దాసుల హక్కు మరియు సమాజం పట్ల విధేయత చూపించే హక్కు కూడ గలదు. ఈ మూడు విషయాలు కూడ ఇందులో గలవు. కేవలం అల్లాహ్ ఆరాధనలు చేయడమే గాక అతని ధర్మస్థాపన మరియు స్థిరత్వమునకై మనకు అప్పగించిన బాధ్యతల నన్నింటిని నెరవేర్చుట కూడ అల్లాహ్ తాలా హక్కును చెల్లించుటయే. మరియు పదవి దారులకు అప్పగించిన బాధ్యతలను ప్రతి వ్యక్తి, ప్రతి సేవకుడు ధైవభీతిని తలచుకొని మనకు అప్పగించిన బాధ్యతలను మనము ఎంతవరకు నెరవేర్చామని పరిశీలించుకొన్నచో మనము మన వృత్తికి ఎంతవరకు న్యాయము చేకూర్చుతున్నామో మనకు స్వయంగా తెలిసిపోతుంది. అయినప్పటికి అల్లాహ్ యెక్క ప్రవక్త మరల ఇలా తెల్పిరి: నీ సోదరుల హక్కులను నెరవేర్చనిచో అది కూడ అన్యాయముగానే పరిగణించబడును. మీ హస్తముల ద్వారా, మీ వాక్కుల ద్వారా ఇతరులకు ఏదైన బాధ కల్గినచో మీరు ఒక ముసల్మానులై కూడ తమ బాధ్యతలను నెరవేర్చని వారగుదురు. అలా బాధ్యతను నెరవేర్చకుండ మీరు అన్యాయము చేసిన వారిలో లెక్కించబడుదురు. ( సునన్ అత్తిర్మిజ్ కితాబుల్ బిర్రు వ స్వలాత్, బాబ్ మా జాఆ ఫి షఫ్కతుల్ ముస్లిం హదీస్ 1927) అంతేగాకా తన హస్తములతో, తమ నాలుకతో ఇతరులకు ఎలాంటి బాధ కలుగకుండ జాగ్రత పడుట ఒక ముస్లింకు అనివార్యమని మరో కథనములో కూడ గలదు.(సునన్ అత్తిర్మిజ్ కితాబుల్ ఈమాన్ బాబ్ మా జాఆ ఫి ఇన్నల్ ముస్లిమ మన్ సలమల్ ముస్లిమూన్ మిన్ లిసాని, వ యదైహి హదీస్ నం 2627) ప్రతి మానవుని హక్కులు చెల్లించుట ఒక ముస్లిం కర్తవ్యము. ఈ హక్కును చెల్లించకపోవడంతో అతడు అన్యాయుడగును.

అనంతరం ప్రతి అహ్మది జమాఅత్ వ్యవస్థను పాటించుట తప్పనిసరి. తమ బైఅత్ ప్రతిజ్ఞను పాటించుట కూడ అనివార్యము. తమ సర్వ శక్తులతో దానిని నిర్వర్తించుట తప్పనసరి. తాను జమాఅత్ వ్యవస్థకు కట్టుబడి యుంటానని జమాఅత్ ప్రతి సభ్యుడు సమావేశములలో ప్రతిజ్ఞ చేయును. ఈ ప్రతిజ్ఞ కూడ ఒక న్యాసము, దానిని నిర్వర్తించుట కూడ అనివార్యము. ఖిలాఫత్‌తో సంబంధము ఏర్పరచుకొని యుండును, విధేయత వహించునని కూడ ప్రతిజ్ఞ చేయుదురు.

న్యాసములను నిర్వర్తించుటలో గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా సంసార జీవితములో కూడ అమ్మాయి, అబ్బాయి వివాహ బంధములో ఒక్కటైనప్పుడు వారు కూడ ఒకరు మరొకరి కొరకు కొన్ని హక్కులు కలిగియుందురు, ఈ హక్కులను చెల్లించుట కూడ ఒక న్యాసము. అందులో భర్త నెరవేర్చవలసిన కొన్ని న్యాసములు గలవు. ఉదా॥ శ్రీమతి యెక్క మెహర్‌ను చెల్లించుట, ఎప్పుడైన గొడవపడి విడిపోవదల్చినచో హక్కు మెహర్ చెల్లించకూడదనే ఆలోచనలు కల్గినవారి వ్యవహారములు అనేకంగా వస్తుంటాయి. ఈ విషయములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఏమని ఉపదేశించి నారనగా ఒక వ్యక్తి ఒక స్త్రీతో వివాహము చేసుకొనుటకు మెహర్ (కన్యాశుల్కము) నిశ్చయించి, చెల్లించనని మనసులో సంకల్పించినచో అతడు వ్యభిచారి అగును. తాను చెల్లించననే ఉద్దేశముతో ఒకరితో రుణము తీసుకొనువాడు దొంగ అగును.

( కన్‌జూలుల్ ఆమాల్ సంపుటి8, భాగము 16, పుట 137, కితాబ్ నిఖా అల్ ఫసులుస్సాలిస్ ఫి సదకి హదీస్ 44719, ప్రచురణ బేయిరూత్ 2004)

న్యాసపు ప్రమాణమును మనం ఏ స్థాయికి చేర్చవలెనని ఆంహజ్రత్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 17 OCT 2019 Issue No. 42

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఆశించిరో ఒక సారి ఆలోచించండి. మరల వారిట్లు గట్టిగా ఆదేశించిరి. ఒక ముస్లిం సోదరుడు అభిప్రాయము కోరినచో అతనికి సదుద్దేశముతో అభిప్రాయము ఇవ్వనివాడు అన్యాయము చేసినవాడగును. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట 244, ఉల్లేఖులు అబిహురైరత, హదీస్ నం8249, ప్రచురణ బేయిరూత్ 1998)

అనగా అన్ని విషయములను దృష్టిలో యుంచుకొని అభిప్రాయము తెలుపనిచో ఇది అన్యాయమగును.

కాని కొందరు వారిపై నమ్మకంను ఏర్పర్చుకొని వారి వద్దకు ఏదైన సలహా తీసుకొనుటకు వచ్చినచో వారు వారికి సరైన సలహాను ఇవ్వరు. వాస్తవానికి ఏదేని విషయము గూర్చి సరైన అవగాహన లేనిచో మన్నించమని తెల్పుచు, మరెవరికైన దాని అవగాహన ఉన్నదని తెలచినచో వారి వద్దకు వెళ్ళమని తెల్పవలెయును, అతనిని గూర్చిన సమాచారం ఇవ్వవలెను. దీనినే సరైన న్యాయము చేకూర్చడం అంటారు.

కొందరు న్యాయవాదులు వద్దకు ఎవరైన సలహా కొరకు వెళ్ళినచో వారు వారి ఫీజు మెత్తంను తీసుకున్నా కూడ వారి సమస్యను పూర్తి శ్రద్ధతో వినకుండానే తప్పుడు సలహాలను ఇవ్వడాన్ని మనము చూస్తూనే ఉంటాము. ఇలాంటి వారు అన్యాయము చేయువారి పరిధిలో చేరుతారు. అదే విధముగా ఇతర వ్యవహారాలలో కూడ ఇలానే చేస్తుంటారు. కావున ఒక వ్యక్తి మన వద్దకు ఏంతో నమ్మకంతో వచ్చినప్పుడు అతనికి సరైన సలహాను ఇవ్వవలెను. అలాకానిచో వారు అల్లాహ్ తాలా తీర్మానం ప్రకారం వారందరు అన్యాయులుగానే గుర్తించబడుదురని అలా మోసం చేయువారందరు గుర్తుంచుకోవలెను. అందుకే ఈ విషయములలో చాలా జాగ్రత్తలు తీసుకొనవలెయును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం న్యాసము చెల్లించుట, అన్యాయము నుండి దూరముండుట గురించి ఏ ప్రమాణమును మనలో చూడదలచిరో వారొక చోట ఇట్లు ఉపదేశించిరి. అన్యాయము, లంచము, ప్రతి అసమంజస కార్యము నుండి పశ్చత్తాపము పడని వ్యక్తి నా జమాఅత్‌లోని వ్యక్తి కాదు. ప్రతి భార్య తన భర్త, ప్రతి భర్త తన భార్యతో అన్యాయముగా వ్యవహరించువారు నా జమాఅత్‌లోని వారు కాదు. (కిస్తీయే నూహ్ రుహాని ఖజాయిన్ , సంపుటి19, పుట 18-19)

మరల ఇలా తెల్పిరి: "అల్లాహ్ తాలాను ఒంటరి అని నమ్మడంతో పాటు దేవుని ప్రాణుల పట్ల అన్యాయముగా వ్యవహరించకపోవడం తప్పనిసరి. తన సోదరుని హక్కును చెల్లించని వ్యక్తి అన్యాయముగా వ్యవహరించు వ్యక్తి లాఇలాహ ఇల్లల్లాహ్ ను విశ్వసించని వాడనబడదు.

( మల్ఫూజాత్ సంపుటి9, పుట106, అంచున వ్రాసినది, ఎడిషన్ 1985 ప్రచురణ లండన్)

మరల వారు ఇలా తెల్పిరి: పవిత్ర ఖురాన్‌లో అల్లాహ్ తాలా నిష్టాపరతను దుస్తులతో నామకరణం చేసెను. **లిబాసుత్తఖ్వా** అను పదము పవిత్ర ఖురాన్ పదము. ఇందులో గల సంజ్ఞ ఏమనగా ఆధ్యాత్మిక అందము నిష్టాపరతతోనే కలుగును. నిష్టాపరత ఏమనగా మానవుడు న్యాసములన్నింటిని, విశ్వాస ప్రతిజ్ఞలన్నింటిని, ఇంకా ప్రజల న్యాసములు, హక్కులలో శక్తిమేర న్యాయముగా వ్యవహరించవలెను. అనగా వాటిలోని చిన్న చిన్న విషయములను కూడ సాధ్యమైనంత వరకు పాటించవలెను.

( అనుబంధము బరాహీనే అహ్మదియ్య, భాగము5, సంపుటి 21, పుట: 210)

న్యాసపు సూక్ష్మాతి సూక్ష్మ విషయములను అన్వేషించి వాటిని ఆచరించుటయే మనలను న్యాసము చెల్లించువారిగా చేయును. ఇందుకు మనము కృషి చేయవలెను. మనపై నున్న హక్కులన్నియు న్యాసములు. మనపై నున్న కర్తవ్యములన్నియు కూడ న్యాసములు. మనము అల్లాహ్ తాలా శుభములకు వారసులు కాదలచినచో వీటిని చెల్లించుట అనివార్యము.

అదేవిధముగా సమాజంను మిక్కిలి అందముగా, సుందరముగా తీర్చిదిద్దే అల్లాహ్ తాలా యొక్క మరో ఆదేశమును నేను నేడు మీముందు ప్రస్తవించనున్నాను. అల్లాహ్ తాలా పవిత్రలో ఈవిధముగా తెల్పుచున్నాడు

"అల్లజీన యున్‌ఫికూన ఫి స్సర్రాయి వజ్జర్రాయి వల్ కాఝిమీనల్ ఘైజ వల్ ఆఫినా అనిన్నాసి వల్లాహ్ యుహిబ్బుల్ ముహ్‌సినీన్" ( ఆలే ఇమ్రాన్:135)

అనగా సంపదలు ఉన్నను, దారిద్రమున్నను అల్లాహ్ మార్గమున ధనమును వినియోగించువారును, తమ కోపమును నిగ్రహించుకొనువారును, ఇతరులను క్షమించువారును, సత్కార్యములు చేయువారిని అల్లాహ్ ప్రేమించును.

హక్కుల నిర్వాహన ప్రతి ముస్లిం యొక్క విధి అని నేను ముందే తెల్పినాను. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా హక్కుల నిర్వాహనకు గల ప్రమాణాలు ఏమిటని ? మనకు తెలియజేయడం జరిగినది. అంతే గాకా సమాజం యొక్క అంధము హక్కులను నెరవేర్చడంతో పాటు త్యాగాలు చేయడం ద్వారా కల్గుతుందని హితబోధ చేయడం జరిగినది. కేవలం హక్కులను చెల్లించడంతో సరిపోదు. అప్పుడప్పుడు ఆ హక్కులను చెల్లించుటకు కొన్ని త్యాగాలు కూడ చేయువలసి ఉంటుంది. ఏ సమాజంలోనైతే ప్రతి ఒక్క మానవుడు పరస్పరం హక్కులను నెరవేర్చడమే గాకా త్యాగాలు చేస్తూ ఆ హక్కులను నెరవేర్చుచున్నచో ఆ సమాజం వాస్తవంగా అల్లాహ్ తాలా నిర్దేశించిన ప్రమాణాలను చేరుకుటుంది. దానినే మనము స్వర్గంను తలపించు సమాజం అంటాము. దాని దృష్యం మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచర వర్గంలో కనిపిస్తుంది. దానిని గూర్చియే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పెను: " వ యూసిరూన అలా అన్‌ఫుసిహిం వలౌ కానా బిహిం ఖసాసతున్" ( అల్ హాషర్:10) అనగా వారు పేదవారైనప్పటికి ఇతరులకు తమపై ప్రాముఖ్యతను ఇచ్చురు. ఎప్పుడైతే ఇలాంటి ఆలోచనలు, ఇలాంటి ఆచరణలు తలపెట్టదమో అప్పుడే మనలో త్యాగపు ధ్యేయం జనించును. తన మనస్సు కోరికలను కూడ అదుపులో ఉంచుకోగలడు. ఇతరుల శ్రేయస్సు కోరుకొనును. ఉపకారవంతమైన నడవడికను అవలంభించును. ఈ నడవడిక యొక్క ఉన్నత స్ధాయి ఘనతకు ఉదాహరణ మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలో మనకు కనిపించును. తమరు (స.అ.సం) తమ కూతురిని వధించిన వానిని కూడ క్షమించివేసిరి. (సిరతుల్ హల్‌బియాత్ భాగం 3, అధ్యాయము (స.అ.సం) యుద్ధఘట్టం, పుట 131-132, ప్రచరణ బేయిరూత్ 2002) (తరువాయి భాగం రాబోవు సంచికలో).

### ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యిదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉప శాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయు స్ధాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించ బడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz